జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ | ఆదివారం 3 మే 2026 | సంపుటి : 01 | సంచిక : 99 | పేజీలు : 12 | వెల :3/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# పేద కుటుంబాల్లో ఆర్థిక భారం




- 'ఎన్టీఆర్ బేబీ కిట్ల' పంపిణీ ఎప్పుడు?
- పథకం నిలిపివేతతో పేదలకు తప్పని భారం
- 2021 నుంచి నిలిచిపోయిన 'ఎన్టీఆర్ బేబీ కిట్ల' పథకం
- బయట మార్కెట్‌లో కొనలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలు
- ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా అందజేయాలని వేడుకోలు

**అమరావతి**

పుట్టిన బిడ్డల ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించడానికి 'ఎన్టీఆర్ బేబీ కిట్లు' పేరుతో 2016లో టీడీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. శిశువులకు అవి ఎంతగానో ఉపయోగపడేవి. వాటిలో సబ్బు, న్యాప్‌కిన్, పౌడర్, రెండు తువ్వాళ్లు, బొమ్మ, సురక్షితమైన చిన్న పరుపు, ఇలా 11 రకాల వస్తువులు ఉండేవి. కానీ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ పేరు తొలగించి కొంతకాలం కిట్లు పంపిణీ చేసి ఆపేశారు. చివరికి 2021 నుంచి ఈ పథకం అమలు నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శిశువుల ఆరోగ్య పరిరక్షణకు ఎన్టీఆర్ బేబీ కిట్లు ఇస్తామని ప్రకటించి ఏడాదిన్నర అవుతున్నా వాటి జాడ లేదు. ఇప్పటికైనా అందజేయాలని బాలింతల కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం బేబీ కిట్లను పంపిణీ చేయకపోవడంతో రూ.1,500 నుంచి రూ. 2 వేలు వెచ్చించి గర్భిణీలు బయట కొనుగోలు చేస్తున్నారు. అవి నాణ్యంగా లేకపోవడంతో శిశువులు అనారోగ్యానికి గురైన ఘటనలు ఉన్నాయని కొందరు బాధితులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తెలిపారు. పేద కుటుంబాల్లో కొందరు పాత చీరలు, పంచెలు బిడ్డ కోసం వినియోగిస్తుండటంతో చిన్నారులు అస్వస్థతకు గురవుతున్నారని పేర్కొన్నారు. తాజాగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలంలో - మిగతా3లో

# 10 న ప్రధాని తెలంగాణ పర్యటన



- మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన రాష్ట్రానికి రావడం ఇదే తొలిసారి.
- ఈ పర్యటన సందర్భంగా సుమారు రూ. 7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు
- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు

**మెదక్**

మే 10న ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు విచ్చేస్తున్నారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన రాష్ట్రానికి రావడం ఇదే తొలిసారి. ఈ పర్యటన సందర్భంగా సుమారు రూ. 7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు వెల్లడించారు. మెదక్ జిల్లా రామాయంపేట్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో అయన మాట్లాడారు. రామచంద్రరావు మాట్లాడుతూ జహీరాబాద్లో ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ సిటీ, వరంగల్లో టెక్స్టైల్ పార్క్, పీఎం మిత్ర హ్యాండ్లూమ్ - మిగతా3లో




# ఇకపై విపత్తు సమయాల్లో అలెర్ట్ మెసేజ్

- ఒక్కసారిగా మోగిన మొబైల్స్
- సెల్ బ్రాడ్‌కాస్టను ప్రారంభించిన కేంద్రం
- విపత్తు సమయాల్లో ప్రజలను అలెర్ట్ చేసేందుకు సెల్ బ్రాడ్ కాస్ట్‌ను ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వం

# ఆధునిక బోధనా పద్ధతుల అధ్యయనం



- సింగపూర్ పర్యటనకు 37 మంది ఉత్తమ ఉపాధ్యాయులు
- సింగపూర్ పర్యటనకు రాష్ట్రం నుంచి 37 మంది ఉత్తమ ప్రభుత్వ టీచర్లు
- సింగపూర్‌లో 5 రోజులపాటు పర్యటించనున్న ఉపాధ్యాయులు
- నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సింగపూర్‌లో శిక్షణ తీసుకోనున్న ఉపాధ్యాయులు

**అమరావతి**

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సింగపూర్ శిక్షణ కోసం రాష్ట్రానికి చెందిన 37 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ప్రభుత్వం సింగపూర్ పంపింది. ఉపాధ్యాయులు సింగపూర్ పర్యటనపట్ల విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. సింగపూర్‌లో ఐదు రోజులపాటు ఆధునిక బోధన పద్ధతులు, - మిగతా3లో

# బంగాల్‌లో 77 మంది పోలీసు అబ్జర్వర్ల నియామకం

- బంగాల్ ఓట్ల లెక్కింపు కోసం- అడిషనల్ కౌంటింగ్, పోలీస్ అబ్జర్వర్ల నియామకం
- పారదర్శకంగా బంగాల్ ఓట్ల లెక్కింపు జరపడం కోసమే!



# రికార్డు స్థాయిలో దాడులు పెరిగాయ్- అరెస్టులు తగ్గాయ్

- ఈడీ వార్షిక లెక్కలు ఇవే
- 2025-2026లో ఈడీ సోదాల సంఖ్య డబుల్
- 27 శాతం తగ్గిన అరెస్టులు
- రూ.81,422 కోట్లు విలువైన ఆస్తులు అటాచ్
- బాధితుల కోసం రూ.32,678 కోట్ల ఆస్తులు రిలీజ్

ఈడీ వార్షిక నివేదికలో కీలక అంశాలు



# మా లక్ష్యం సర్వోదయ తెలంగాణ

- సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు
- పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్యత అంశాలు
- రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపైన తెలంగాణ రక్షణ సేన మాట్లాడుతుంది. పోరాటం చేస్తుంది
- తెలంగాణ సాధించుకున్న తర్వాత మనం సర్వోదయ తెలంగాణ కావాలనుకున్నాం.
- తెలంగాణ రక్షణ సేన అధినేత కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం. వచ్చాం. అన్ని అడ్డంకులను దాటుకొని తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ ఫ్లాట్ ఫామ్‌ను ఏర్పాటు చేసుకున్నాం. 20 ఏళ్ల పాటు సాగిన తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థగా అలాగే కొనసాగుతుందని తెలంగాణ రక్షణ సేన అధినేత కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. కవిత మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపైన తెలంగాణ రక్షణ సేన మాట్లాడుతుంది. పోరాటం చేస్తుంది. తెలంగాణ సాధించుకున్న తర్వాత మనం సర్వోదయ తెలంగాణ కావాలనుకున్నాం. ఇప్పుడు మేము సర్వోదయ తెలంగాణ లక్ష్యంగా ముందుకు వస్తున్నాం. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నిండటమే సర్వోదయ తెలంగాణ లక్ష్యం. - మిగతా3లో

# అసెంబ్లీ ఎన్నికల్లో 200కి పైగా స్థానాల్లో గెలుస్తాం

- ఎగ్జిట్ పోల్స్‌పై బంగాల్ సీఎం మమతా కీలక కామెంట్స్
- అసెంబ్లీ ఎన్నికల్లో 200 సీట్లకుపైగా స్థానాల్లో గెలిచి తీరుతాం
- 'టీఎంసీ కార్యకర్తలపై దౌర్జన్యాలకు పాల్పడ్డారు'





# ఓట్ల లెక్కింపు విషయంలో ఈసీ నిర్ణయమే ఫైనల్

- మమతా సర్కార్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు
- బంగాల్‌లో ఓట్ల లెక్కింపులో కేవలం పీఎస్‌యూల ఉద్యోగులను నియమిస్తూ ఈసీ నిర్ణయం
- దీంతో మమత పిటిషన్
- ఈసీ నిర్ణయం నిబంధనలకు విరుద్ధంగా లేదంటూ సుప్రీం కోర్టు తీర్పు

# పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

- ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు
- జూబ్లీహిల్స్‌లోని పవన్ ఇంటికి వెళ్లి పరామర్శించిన సీఎం
- ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి తగిన విశ్రాంతి తీసుకోవాలని చంద్రబాబు సూచన



**హైదరాబాద్**

హైదరాబాద్‌లో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. ఇటీవల సర్జరీ జరగడంతో పవన్ కల్యాణ్ విశ్రాంతి తీసుకుంటున్నారు. హైదరాబాద్‌లోని నివాసంలో పవన్‌ను కలిసిన చంద్రబాబు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన సీఎం, తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. - మిగతా3లో

# అసెంబ్లీ ఎన్నికల్లో 200కి పైగా స్థానాల్లో గెలుస్తాం

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ(టీఎంసీ) 200 సీట్లకుపైగా గెలుచుకోవడం ఖాయమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ అనేవి స్టాక్ మార్కెట్‌ను తారుమారు చేసే ప్రయత్నం తప్ప మరేమి కాదన్నారు. వారు, 2021, 2024లో అలాగే చేశారని, ఇప్పుడు మళ్లీ అదే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. శనివారం వర్చువల్‌గా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్ర సాయుధ పోలీసు బలగాలపై మమత తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల సమయంలో టీఎంసీ కార్యకర్తలపై కేంద్ర బలగాలు దౌర్జన్యాలకు పాల్పడ్డాయని అన్నారు. అలాంటి పరిస్థితులను ఎదుర్కొన్న పార్టీ కార్యకర్తలకు భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. అలాగే, అసెంబ్లీ ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో అవిశ్రాంత పోరాడిన తమ కార్యకర్తలకు మమత అభినందనలు తెలిపారు.



**'దక్షిణ 24 పరగణాల జిల్లాలో రీపోలింగ్'**

మరోవైపు, దక్షిణ 24 పరగణాల జిల్లాలోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ కొనసాగుతోంది. రెండో దశ పోలింగ్ సందర్భంగా డైమండ్? హార్బర్? నియోజకవర్గం పరిధిలోని ఫల్తా ప్రాంతంలోని కొన్ని బూత్‌లలో బీజేపీ అభ్యర్థికి ఓటు వేయకుండా అడ్డుకున్నారని బంగాల్ బీజేపీ సహ ఇన్‌ఛార్జి అమిత్ మాల్వీయా ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం కొన్ని కేంద్రాల్లో మళ్లీ రీపోలింగ్ నిర్వహిస్తోంది. మగ్రహాట్ పశ్చిమ అసెంబ్లీ పరిధిలోని 11 పోలింగ్ కేంద్రాల్లో మధ్యాహ్నం 3 గంటల వరకు 72.5 శాతం పోలింగ్ నమోదైంది. డైమండ్ హార్బర్ అసెంబ్లీ పరిధిలోని నాలుగు కేంద్రాల్లో 72.36 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా 72.43 శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు.

**పోలింగ్ బూత్ సమీపంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో భద్రత**

రీపోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ బూత్ సమీపంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సిబ్బందిని భారీగా మోహరించారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్‌ను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. కోల్‌కతాలోని ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి కూడా పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తున్నారు.

**ఆసక్తికర అంచనాలతో ఎగ్జిట్ పోల్స్ విడుదల**

ఇదిలా ఉండగా, బంగాల్ ఎన్నికలపై విడుదలైన పలు ఎగ్జిట్ పోల్స్ ఆసక్తికర అంచనాలను వెల్లడించాయి. ఎక్కువ సర్వేలు బీజేపీకి ఆధిక్యం ఉంటుందని అంచనా వేశాయి. చాణక్య స్ట్రాటజీస్ సర్వే ప్రకారం, 294 స్థానాలున్న బంగాల్ అసెంబ్లీలో బీజేపీ 150 నుంచి 160 స్థానాలు గెలుచుకుని మెజారిటీ సాధించే అవకాశముందని తెలిపింది. టీఎంసీకి 30 నుంచి 40 స్థానాలు, అలాగే, ఇతరులకు ఆరు నుంచి 10 సీట్లు మాత్రమే గెలుచుకుంటారని అంచనా వేసింది. అలాగే, బంగాల్‌లో బీజేపీకి 146-161 సీట్లు, టీఎంసీకి 125-140 స్థానాలు, ఇతరులకు 6 నుంచి 10 సీట్లు వచ్చే అవకాశముందని మాత్రిజ్? అంచనా వేసింది. జేవీసీ సర్వే ప్రకారం, బీజేపీ 138-159 స్థానాలు, టీఎంసీ 131-152 స్థానాలు, కాంగ్రెస్?కు రెండు ఓట్లు, వామపక్షాలకు ఒక్క సీటు వచ్చే అవకాశం ఉందని తెలిపింది.

**'సోమవారం కౌంటింగ్ ప్రక్రియ షురూ'**

కాగా, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్?కు ఇంకా ఒక్కరోజే సమయం మిగిలి ఉంది. సోమవారం కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. దీంతో బంగాల్ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. బంగాల్?లో రెండు దశల్లో ఎన్నికలు జరిగాయి. అయితే రెండు దశల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్? నమోదు అయినట్లు ఈసీ పేర్కొంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బంగాల్‌లో ఇదే అత్యధిక పోలింగ్ శాతమని తెలిపింది. మొదటి దశలో 93.19 పోలింగ్? నమోదు కాగా, రెండో దశలో 91.66 శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించింది.

# 'ఓట్ల లెక్కింపు విషయంలో ఈసీ నిర్ణయమే ఫైనల్'

బంగాల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కేవలం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులనే నియమించారని టీఎంసీ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఎన్నికల సంఘం నిర్ణయం నిబంధనలకు విరుద్ధంగా లేదని అభిప్రాయపడింది. కేవలం కేంద్రప్రభుత్వ పూల్ నుంచే సిబ్బందిని ఎంచుకునే అధికారం ఈసీకి ఉందని సుప్రీం తెలిపింది. ఓట్ల లెక్కింపు సమయంలో టీఎంసీ ప్రతినిధులు కూడా ఉంటారు కాబట్టి ఆందోళన అవసరం లేదని పేర్కొంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద కేంద్ర ప్రభుత్వ సిబ్బందిని నియమించాలన్న ఈసీ నిర్ణయాన్ని టీఎంసీ అంతకుముందు కలకత్తా హైకోర్టులో సవాల్ చేసింది. వారిని సూపర్‌వైజర్లుగా, అసిస్టెంట్లుగా నియమిస్తే బీజేపీకి అనుకూలంగా పనిచేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేసింది. అయితే ఈసీ నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించడంతో టీఎంసీ సుప్రీంను ఆశ్రయించింది. ప్రతి టేబుల్ వద్ద మైక్రో అబ్జర్వర్లుగా కేంద్ర అధికారులు ఉన్నా, మళ్లీ అదనంగా కేంద్ర సిబ్బందే ఎందుకని ప్రశ్నించింది. ఈసీ సర్క్యులర్ ప్రకారం రాష్ట్ర అధికారులను చేర్చుకోవాల్సి ఉన్నా, వారిని నియమించడం లేదని ఆరోపించింది. ఈ సమయంలో ఎన్నికల కమిషన్ న్యాయవాదులు స్పందించారు. ఓట్ల లెక్కింపుపై పూర్తి పర్యవేక్షణ అధికారం రిటర్నింగ్ అధికారికే ఉంటుందని, ఆయన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి అని గుర్తుచేశారు. కాబట్టి టీఎంసీకి అనుమానం అవసరం లేదని ఈసీ కోర్టుకు తెలిపింది. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం, ఈసీతో ఏకీభవించింది.



**'ఓట్ల లెక్కింపు సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారు'**

ఈ సందర్భంగా, ఎన్నికల సంఘం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది డీ.ఎస్. నాయుడు, రిటర్నింగ్ అధికారి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి అని, ప్రభుత్వ ఉద్యోగులను ఏ విభాగం నుంచైనా సిబ్బందిని నియమించే అధికారం ఆయనకు ఉంటుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని చెప్పారు. ప్రతి అభ్యర్థికి వారి స్వంత కౌంటింగ్ ఏజెంట్ కూడా ఉంటారని తెలిపారు. అలాగే, టీఎంసీ ఆందోళనలు నిరాధారమైనవని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికి బదులుగా కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల (పీఎస్‌యూ) ఉద్యోగుల నుంచి లెక్కింపు పర్యవేక్షకులను, సహాయకులను నియమించాలన్న ఈసీ నిర్ణయంలో ఎలాంటి చట్టవిరుద్ధత లేదని పేర్కొంటూ టీఎంసీ పిటిషన్ దాఖలు చేసింది. అయితే, ఆ పిటిషన్‌ను ఏప్రిల్ 30న కోల్?కతా హైకోర్టు కొట్టివేసింది. దీంతో మమత సుప్రీం ఆశ్రయించిన నేపథ్యంలో న్యాయస్థానం ఈ విధంగా స్పందించింది.

**మమతకు న్యాయపరమైన దెబ్బ!**

మరోవైపు, మమతా దాఖలు చేసిన పిటిషన్?ను కోర్టు తోసిపుచ్చడంపై బీజేపీ స్పందించింది. కోర్టు నిర్ణయం మమతా బెనర్జీకి న్యాయపరమైన ఎదురుదెబ్బ అని బీజేపీ సీనియర్? నాయకుడు అమిత్? మాల్వీయా పేర్కొన్నారు. అయితే, మాల్వీయా వ్యాఖ్యలపై టీఎంసీ నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు.

**మే 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ- వేడెక్కిన రాష్ట్ర రాజకీయాలు**

కాగా, 294 అసెంబ్లీ స్థానాలకు గానూ బంగాల్ అసెంబ్లీకి ఏప్రిల్ 23, ఏప్రిల్ 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరిగింది. అయితే, మే 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ఈ క్రమంలో మరో కీలక పరిణామం జరిగింది. అయితే, బంగాల్?లోని రెండు నియోజక వర్గాల్లో ఎన్నికల అక్రమాలు జరిగాయన్న ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో మళ్లీ ఎన్నికలు (రీపోలింగ్?) నిర్వహించారు ఈసీ అధికారులు. మగ్రాహాట్? పశ్చిమ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని 11 పోలింగ్ కేంద్రాల్లో, డైమండ్ హార్బర్?లోని 4 బూత్?ల్లో రీపోలింగ్ నిర్వహించారు. ఈ రీపోలింగ్? ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందని ఈసీ తెలిపింది.

# రికార్డు స్థాయిలో దాడులు పెరిగాయ్- అరెస్టులు తగ్గాయ్

కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రైడ్స్‌తో ముడిపడిన కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. 2025 - 2026 ఆర్థిక సంవత్సరంలో మనీలాండరింగ్ కేసులతో ముడిపడిన ఈడీ సోదాల సంఖ్య డబుల్ అయ్యి 2,892కు పెరగగా, అరెస్టులు మాత్రం 27 శాతం తగ్గి 156కు చేరాయి. ఇక దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని రీతిలో అత్యంత భారీగా రూ.81వేల కోట్లకుపైగా విలువ చేసే ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈడీ 2025 - 2026 వార్షిక నివేదికలో ఈ వివరాలను ప్రస్తావించారు. 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 మధ్యకాలంలో తాము దర్యాప్తు చేసిన మనీలాండరింగ్ కేసులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఇందులో పొందుపరిచారు.

ఈడీ వార్షిక నివేదికలోని కీలక అంశాలివీ

2025-2026 ఆర్థిక సంవత్సరంలో మనీ లాండరింగ్ కేసుల్లో ఈడీ అధికారులు అత్యధికంగా 2,892 రైడ్స్ చేశారు. అంతకుముందు సంవత్సరంలో చేసిన రైడ్స్ సంఖ్య 1,491 మాత్రమే. 2024 - 2025 ఆర్థిక సంవత్సరంలో మనీ లాండరింగ్ కేసుల్లో 214 మందిని ఈడీ అరెస్టు చేయగా, 2025-2026లో 156 మందిని అరెస్టు చేసింది. ఈ లెక్కన అరెస్టులు 27 శాతం తగ్గాయి. అంతక్రితం 2023 - 2024లో అత్యధికంగా 272 మంది ఈడీ అరెస్టు చేసింది.

పక్కా ఆధారాలు లభించిన మనీ లాండరింగ్ కేసుల్లోనే అరెస్టులు చేస్తున్నామని, అందుకే అరెస్టులు తగ్గాయని వార్షిక నివేదికలో ఈడీ ప్రస్తావించింది. 2025-2026లో తమ ఉన్నతాధికారుల నుంచి అందిన 712 ఆదేశాల అమలులో భాగంగానే రూ.81,422 కోట్లు విలువైన ఆస్తులను తాత్కాలికంగా అటాచ్‌మెంట్ చేశామని ఈడీ తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆస్తుల అటాచ్‌మెంట్‌లు 171 శాతం పెరిగాయని పేర్కొంది. 2024 - 2025లో ఉన్నతాధికారులు జారీచేసిన 461 ఆదేశాల అమలులో భాగంగా రూ.30,036 కోట్లు విలువైన ఆస్తులను అటాచ్ చేశామని ఈడీ తెలిపింది. 2025-2026లో రూ.32,678 కోట్లు విలువైన ఆస్తులను ఆయా కేసుల్లో మోసపోయిన వారు, బాధితుల కోసం ఈడీ పునరుద్ధరించింది. రిలీజైన ఈ ఆస్తుల్లో రూ.15,582 కోట్లు విలువైనవి పెర్ల్స్ అగ్రోటెక్ కార్పొరేషన్ లిమిటెడ్ (ౄూజూ)తో ముడిపడిన పోంజీ కేసుకు సంబంధించినవే కావడం గమనార్హం. మనీలాండరింగ్ కేసుల బాధితుల్లో ఇళ్ల కొనుగోలుదారులు, బ్యాంకులు, ఇన్వెస్టర్లు ఉన్నారు. 2024-2025లో కేవలం రూ.15,263 కోట్ల ఆస్తులనే ఈడీ పునరుద్ధరించి బాధితులకు అందించింది. 2025-2026లో రూ.15వేల కోట్లు విలువైన ఆస్తుల పునరుద్ధరణ లక్ష్యాన్నే ఈడీ పెట్టుకోగా, అంతకంటే రెట్టింపు రేంజులో పునరుద్ధరించడం గమనార్హం.

**ఈడీ కేసుల లైఫ్ సైకిల్ తగ్గుముఖం**

రైడ్స్ నిర్వహించే క్రమంలో తాము కేవలం ప్రత్యక్ష సోదాలపైనే ఆధారపడటం లేదని ఈడీ స్పష్టం చేసింది. రైడ్స్‌ను ఎదుర్కొనే వారి నుంచి లభ్యమయ్యే ఆర్థిక సమాచారాన్ని మూడు మార్గాల్లో తనిఖీ చేస్తున్నట్లు చెప్పింది. ఇందుకోసం వివిధ డేటాబేస్‌ల నుంచి కీలక సమాచారాలను సేకరిస్తున్నామని తెలిపింది. బ్లాక్ చైన్ అనలిటిక్స్ ద్వారా క్రిప్టో కరెన్సీ లావాదేవీల వివరాలనూ కూడగడుతున్నామని వెల్లడించింది. కార్పొరేట్, ఆస్తి వ్యవహారాలతో ముడిపడిన రికార్డులనూ లైవ్‌లో తనిఖీ చేస్తున్నామని పేర్కొంది.

మనీ లాండరింగ్ కేసుల సమగ్ర సమాచారం ఉండబట్టే 2025-2026లో 812 ఛార్జ్‌షీట్‌లను కోర్టుల ఎదుట దాఖలు చేయగలిగామని ఈడీ చెప్పింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో 457 ఛార్జ్‌షీట్‌లనే దాఖలు చేసిన విషయాన్ని గుర్తుచేసింది. ఎఫ్ఐఆర్ నమోదు తేదీ నుంచి తుది తీర్పు వెలువడే వరకు ఉండే వ్యవధిని నిర్దిష్ట కేసుకు చెందిన లైఫ్ సైకిల్ అంటారు. తమ కేసుల సగటు లైఫ్ సైకిల్ ఇంతకుముందు 3 నుంచి 4 ఏళ్లు ఉండేదని, దీన్ని 1 నుంచి ఒకటిన్నర ఏళ్లకు తగ్గించామని ఈడీ తెలిపింది. మనీలాండరింగ్ కేసు దర్యాప్తును మొదలుపెట్టే ముందు ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్ - జుజ×=)ను ఈడీ నమోదు చేస్తుంది. ఈ విధంగా ఈసీఐఆర్ ప్రాతిపదికన నమోదైన మనీలాండరింగ్ కేసుల సంఖ్య 39 శాతం పెరిగి 1,080కి చేరింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో ఈసీఐఆర్‌లతో నమోదైన కేసుల సంఖ్య 775 మాత్రమే.

**విదేశాలకు ఈడీ విన్నపాల లెక్క ఇదీ**

మనీ లాండరింగ్ కేసుతో సంబంధాలున్న ఎవరైనా వ్యక్తి విదేశంలో ఉంటే, ఆ దేశంలోని కోర్టు ద్వారా అతడిని విచారణ పరిధిలోకి తీసుకొచ్చేందుకు లెటర్స్ రొగేటరీ(ూ=)ని ఈడీ వాడుకుంటుంది. ఇందులో భాగంగా కేసు దర్యాప్తులో న్యాయ సహాయాన్ని కోరుతూ భారత్‌లోని ఒక కోర్టు ద్వారా విదేశంలోని మరొక కోర్టుకు లెటర్స్ రొగేటరీ అనే విన్నపాన్ని పంపిస్తుంది. ఈ వ్యవహారం రెండు దేశాల కోర్టుల మధ్యే నడుస్తుంది. ఇక ఎంఎల్ఏటీ అంటే మూచువల్ లీగల్ అసిస్టెన్స్ ట్రీటీ. నేర దర్యాప్తునకు సంబంధించిన కేసుల్లో సమాచారాన్ని, ఆధారాలను ఇచ్చి పుచ్చుకునేందుకు రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందాన్ని ఎంఎల్ఏటీ అంటారు. దీని ద్వారా నేరగాళ్లను పట్టుకోవడంలో ఇరుదేశాలు నేరుగా సహాయ సహకారాలను అందించుకుంటాయి. 2025-2026లో మనీ లాండరింగ్ కేసుల్లో వివిధ దేశాలకు ఈడీ మొత్తం 353 లెటర్స్ రొగేటరీ, ఎంఎల్ఏటీ విన్నపాలను పంపింది. వీటిలో అత్యధికంగా 69 విన్నపాలు (19.6 శాతం) యూఏఈలోనే పెండింగ్ దశలో ఉన్నాయి. సింగపూర్‌లో 55, యూకేలో 39, హాంకాంగ్‌లో 36, అమెరికాలో 26, స్విట్జర్లాండ్‌లో 23, మారిషస్‌లో 15 విన్నపాలు పెండింగ్‌లో ఉన్నాయి. 2025-2026లో వివిధ దేశాల నుంచీ ఈడీకి ఇలాంటి 246 విన్నపాలు అందాయి. వీటిలో అత్యధికంగా 79 విన్నపాలు (32.9 శాతం) యూకే నుంచి, సింగపూర్ నుంచి 33, అమెరికా నుంచి 32, ఫ్రాన్స్ నుంచి 7 విన్నపాలు అందాయి.

## ఇకపై విపత్తు సమయాల్లో అలెర్ట్ మెసేజ్

భవిష్యత్‌లో ప్రకృతి విపత్తులు సంభవిస్తే ప్రభావిత ప్రాంతాల పౌరులను కేంద్ర ప్రభుత్వం క్షణాల వ్యవధిలోనే అప్రమత్తం చేయనుంది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా పూర్తి స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్ సిస్టమ్‌ను ప్రారంభించింది. ఈ మేరకు శనివారం పరీక్షించింది. అందులో భాగంగా ప్రజల ఫోన్లకు డమ్మీ ఎమర్జెన్సీ మెసేజ్?ను పంపించింది. ఉదయం 11:46 నిమిషాలకు ఫోన్?లకు పెద్ద శబ్దం లేదా వైబ్రేషన్?తో అత్యవసర హెచ్చరిక నోటిఫికేషన్ వచ్చింది. డిస్‌ప్లేపై అలర్ట్ మెసేజ్ ప్రత్యక్షమైంది. అయితే ఇది పరీక్ష మాత్రమేనని, ఎవరూ భయపడొద్దని అధికారులు ఆ సందేశంలోనే వివరించారు. ఈ సందేశం ఇంగ్లీష్, హిందీతో పాటు ప్రాంతీయ భాషల్లో కూడా వచ్చింది. అలర్ట్? మెసేజ్? వచ్చిన వారు భయపడాల్సిన అవసరం లేదని భారతీయ టెలీ కమ్యూనికేషన్ శాఖ ఎక్స్?లో పోస్ట్? చేసింది. 'మీ ఫోన్స్?కు ఏదైనా అలర్ట్ మెసేజ్? వస్తే ఆందోళన చెందవద్దు. విపత్తుల సమయంలో కచ్చితమైన సమాచారం సకాలంలో తెలిపేలా చేయడం కోసం చేపట్టిన అత్యవసర హెచ్చరిక వ్యవస్థ. దానిని పరీక్షించడంలో భాగంగానే వచ్చింది' అని డోంట్ పానిక్ అని వీడియోను పోస్ట్? చేసింది. అయితే ఈ ఎమర్జెన్సీ అలర్ట్ గురించి ముందుగానే మెసేజ్?లు వచ్చాయి. మే 2న హెచ్చరికలు వస్తాయని, ఎవరూ భయాందోళలను చెందాల్సిన అవసరం లేదని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. దీనిని టెలీ కమ్యూనికేషన్ శాఖ (డీఓటీ), జాతీయవిపత్తు నిర్వహణ సంస్థ(ఎన్?డీఎంఏ) కలిసి ఈ వ్యవస్థను అభివృద్ధి చేశాయి. ఇది సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ-డాట్) రూపొందించిన 'ౘూజఒజు' ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానించి ఉంది. సాధారణ ఎస్?ఎంఎస్?లతో పోలిస్తే సెల్? బ్రాడ్?కాస్ట్ హెచ్చరికలు ఒక ప్రాంతంలోని అన్ని మొబైల్‌లకు ఒకేసారి సందేశం చేరుతుంది. దీనివల్ల టెలికాం నెట్‌వర్క్‌లపై అధిక భారం పడకుండా వేగవంతమైన, విస్తృతమైన కవరేజ్ లభిస్తుంది. నెట్‌వర్క్ బిజీ అయినా కూడా పని చేస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో ఈ టెక్నాలజీ ద్వారా వెంటనే హెచ్చరికలు అందించవచ్చు. భూకంపాలు, సునామీలు, మెరుపులు, గ్యాస్ లీకులు, రసాయన ప్రమాదాలు వంటి సమయాల్లో ప్రజలకు వేగంగా సమాచారం అందిస్తుంది.

**పలుమార్లు అలర్ట్ మెసేజ్**

వేర్వేరు మొబైల్ టవర్స్ ఈ వ్యవస్థను పరీక్షిస్తారు. అందువల్ల ఈ హెచ్చరికలు ఒకటి కంటే ఎక్కువసార్లు రావొచ్చని అధికారులు పేర్కొన్నారు. అలా వచ్చినప్పుడు ఎవరూ స్పందించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ సందేశాన్ని అందుకున్న ఎవరూ స్పందించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది కేవలం దేశవ్యాప్తంగా అమలు చేయనున్న ఆధునిక విపత్తు హెచ్చరిక వ్యవస్థకు సంబంధించిన పరీక్ష మాత్రమే. టెస్టింగ్ పూర్తయ్యాక, ఈ వ్యవస్థ అధికారికంగా ప్రారంభమవుతుంది. అప్పుడు నిజమైన విపత్తుల సమయంలో కేవలం కొన్ని సెకన్లలోనే ప్రభావిత ప్రాంతంలోని ప్రజలకు హెచ్చరికలు చేరతాయి. అయితే గతంలో కూడా ఈ అలర్ట్ మెసేజ్?లు వచ్చాయి. 2023 సెప్టెంబర్? 21వ తేదీన పాన్ ఇండియా ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్ పేరిట మెసేజ్?లు పంపించింది. అప్పుడు కూడా అలర్ట్ మెసేజ్?లని, వాటిని పట్టించుకోవద్దంటూ తెలిపింది. సెల్ బ్రాడ్‌కాస్ట్ టెస్ట్ అలర్ట్‌లు ఎనేబుల్ చేయబడిన మొబైల్ ఫోన్‌లలో మాత్రమే టెస్ట్ సందేశాలు అందుతాయి. వినియోగదారులు ఈ సెట్టింగ్‌లను ఈ విధంగా మార్చుకోవచ్చు: సెట్టింగ్స్, ఆ తర్వాత సేఫ్టీ అండ్ ఎమర్జెన్సీ, ఆ తర్వాత వైర్‌లెస్ ఎమర్జెన్సీ అలర్ట్స్, ఆ తర్వాత టెస్ట్ అలర్ట్స్ లోకి వెళ్లి ఈ అలర్ట్‌లను ఆన్? లేదా ఆఫ్? చేయొచ్చు.

## బంగాల్‌లో 77 మంది పోలీసు అబ్జర్వర్ల నియామకం



బంగాల్‌లో మే 4న ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ కీలక చర్యలు చేపట్టింది. బంగాల్ వ్యాప్తంగా ఉన్న కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతను మరింత బలోపేతం చేసేందుకు, శాంతి భద్రతల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు 165 మంది అదనపు కౌంటింగ్ అబ్జర్వర్లను, 77 మంది పోలీసు అబ్జర్వర్లను నియమించినట్లు ఈసీ శనివారం తెలిపింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగాజరిగేలా చూడడమే లక్ష్యంగా ఈ అదనపు అబ్జర్వర్లను నియమించినట్లు ఈసీ స్పష్టం చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్? 324, ప్రజాస్వామ్య ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 20బీ కింద తమకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించి ఈ నియామకాలు చేపట్టినట్లు ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఓట్ల లెక్కింపు సమయంలో అబ్జర్వర్లు డెప్యుటేషన్ పద్ధతిలో తమ నియంత్రణ, పర్యవేక్షణలో పనిచేస్తారని ఈసీ పేర్కొంది. ఒకటి కంటే ఎక్కువ కౌంటింగ్ హాళ్లు ఉన్న 165 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కౌంటింగ్ అబ్జర్వర్లకు సాయం చేసేందుకు ఈ అదనపు అధికారులను నియమించినట్లు పోల్ ప్యానల్ వివరించింది. "పోలీసు అబ్జర్వర్లు తమకు కేటాయించిన నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతల ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ పోలీసు అబ్జర్వర్లు ఓట్ల లెక్కింపు రోజున కౌంటింగ్ హాల్?లోకి ప్రవేశించరు. వీరు కౌంటింగ్ అబ్జర్వర్లతో, లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే ఇతర ఎన్నికల యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తారు" అని ఈసీ స్పష్టం చేసింది.

**గుర్తింపు కార్డులు మస్ట్**

ఇక రిటర్నింగ్ అధికారులు (ఆర్ఓ), కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులు, వారి ఏజెంట్ల కోసం గుర్తింపు కార్డులను జుజ×చీవ్ లోని ప్రత్యేక మాడ్యూల్ ద్వారా ఆర్ఓ జారీ చేస్తారని ఎన్నికల కమిషన్ పేర్కొంది. రిటర్నింగ్ అధికారులు జారీ చేసిన క్యూఆర్ కోడ్ ఆధారిత ఫొటో ఐడీ ఉంటేనే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి ఇస్తారని, లేకుండా లోపలకు వెళ్లడం కుదరదని స్పష్టం చేసింది.

కౌంటింగ్ అబ్జర్వర్, రిటర్నింగ్ ఆఫీసర్ మినహా మరెవరూ కౌంటింగ్ హాల్ లోపలికి మొబైల్ ఫోన్ తీసుకెళ్లడానికి అనుమతి లేదని ఈసీ తేల్చిచెప్పింది. "కంట్రోల్ యూనిట్లలో కౌంటింగ్ సూపర్‌వైజర్‌లు లెక్కింపు ఫలితాలు ఉండే ఫారమ్ 17సీ-××ని సిద్ధం చేస్తారు. కౌంటింగ్ ఏజెంట్లకు వాటిని చూపిస్తారు. కౌంటింగ్ ఏజెంట్లు కోరుకుంటే ఈ ప్రక్రియను మళ్లీ పునరావృతం చేస్తారు. ప్రతి టేబుల్ వద్ద ఉండే మైక్రో-అబ్జర్వర్లు కూడా కంట్రోల్? యూనిట్ డిస్‌ప్లేలో కనిపించే ఫలితాలను వేరుగా నోట్ చేసుకుంటారు. వారు క్రాస్ వెరిఫికేషన్ కోసం ప్రతి రౌండ్ చివరలో ఆ వివరాలను కౌంటింగ్ అబ్జర్వర్లకు అందజేస్తారు" అని ఈసీ పేర్కొంది.

**టీఎంసీ బెదిరింపులు- ప్రజల నిరసనలు**

బంగాల్‌లో ఓట్ల లెక్కింపు తర్వాత తమకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ దక్షిణ 24 పరగణా జిల్లా ఫాల్టాలో శనివారం వందలాది మంది గ్రామస్థులు నిరసన చేపట్టారు. ఆ ప్రాంతంలో టీఎంసీ కార్యకర్తల నుంచి తమకు ప్రాణహాని ఉందని వారు ఆరోపించారు. నిరసనకారులలో అధిక శాతం మహిళలు పాల్గొన్నారు. వారు బీజేపీ జెండాలను పట్టుకొని హసిమ్?నగర్? గ్రామంలో రహదారిని దిగ్బంధించారు. ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత తమపై దాడులు చేస్తామని టీఎంసీ అభ్యర్థి జహంగీర్ ఖాన్ సన్నిహితుడు, స్థానిక పంచాయతీ ప్రధాన్ ఇస్రాఫిల్? బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. దీనితో సీఆర్?పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్? భారీ బలగాలతో ఆ ప్రాంతాన్ని సందర్శించి, ప్రజలకు తగు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

బీజేపీ మహిళా మోర్చాకు చెందిన ఫాతిమా బీబీ మాట్లాడుతూ, "ఇస్రాఫిల్, అతని అనుచరులు ఏప్రిల్ 30 నుంచి మా ప్రాంతానికి వచ్చి, మే 5 నుంచి రక్తపాతం జరుగుతుందని మమ్మల్ని బెదిరిస్తున్నారు. అందుకే మా ప్రాంతంలో సీఆర్?పీఎఫ్? బలగాలు కొనసాగాలని మేము డిమాండ్ చేస్తున్నాం" అని అన్నారు. అయితే తనపై వచ్చిన ఆరోపణలను జహంగీర్ ఖాన్ తోసిపుచ్చారు. కౌంటింగ్?కు ముందు టీఎంసీ మద్దతుదారుల మనోధైర్యాన్ని దెబ్బతీయడానికి, తమ పార్టీ కార్యకర్తలను అరెస్టు చేయించే కుట్రలో భాగంగా బీజేపీ ఈ మహిళలను నిరసనకు పంపిందని ఆయన విమర్శించారు. ఒక వేళ తనపై వచ్చిన ఆరోపణలు నిరూపితమైనతే, చట్టపరమైన చర్యలకు బాధ్యత ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.

# మా లక్ష్యం సర్వోదయ తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

సర్వోదయ తెలంగాణ సాధించటం కోసం మేము పాంచజన్యం అనే ఐదు అంశాలను తీసుకున్నామని అన్నారు. అధర్మంపై యుద్ధం చేసేందుకు శ్రీకృష్ణుడు మోగించిన యుద్ధబేరియే పాంచజన్యం. మేము కూడా అదే స్ఫూర్తితో పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్యత అంశాలను తీసుకున్నాం. ఇప్పుడు ప్రతిపక్షంగా...రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇవే అంశాలను తీర్చటంలో మా ఫోకస్ ఉంటుంది. మన రాష్ట్రంలో చాలా కుటుంబాల్లో విద్య, వైద్యం కోసమే 60 శాతం ఆదాయం ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీంతో సేవింగ్స్, ఎమర్జెన్సీ వస్తే ప్రజల దగ్గర డబ్బు ఉంటే పరిస్థితి లేదు. ప్రస్తుతం ప్రభుత్వం ఉచిత విద్య అందిస్తున్నప్పటికీ 75 శాతం ప్రజలు ప్రైవేట్ లోనే చదువుతున్నారు. ప్రైవేట్ లో చదివే వారికి కూడా వారు ఎంత వరకు చదువుతారో అంత వరకు కూడా ఉచిత విద్యను అందిస్తాం. అందరికీ ఉచిత విద్య సాధ్యమే. అందుకు అన్ని లెక్కలు వేసిన తర్వాతే మేము ప్రకటించాం. 20 ఏళ్లుగా మీరు నన్ను చూస్తున్నారు. ఇచ్చిన మాట, పట్టిన తోవను విడవకుండా ఉన్న వ్యక్తిని. ఇక వైద్యం విషయంలో కూడా ప్రజల డబ్బంతా దానికే ఖర్చు అవుతుందని అన్నారు.

ఆరోగ్యశ్రీలో ఇప్పుడు 10 లక్షల వరకు ఇస్తున్నారు. కానీ మొదట్లో 2 లక్షల రూపాయలే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కానీ ఇప్పుడు 10 లక్షలు ఇవ్వటం కూడా సాధ్యమవుతుంది. ఆరోగ్య శ్రీ దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్నారు. విద్యార్థులకు ఫ్రీ మీల్స్ ఉంటే కూడా సాధ్యమా అన్నారు. కానీ అది కూడా సాధ్యమైంది. మన రాష్ట్రంలో క్యాన్సర్ వస్తే డబ్బులు లేక వైద్యం అందక చాలా మంది చనిపోతున్నారు. మూడు లక్షల రూపాయలు కూడా లేక క్యాన్సర్ పేషెంట్లకు వైద్యం చేయించకుండా చాలా కుటుంబాలు సరిపెట్టుకుంటున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల లైఫ్ స్పాన్ పెరుగుతుంటే మనం మాత్రం ఎందుకు ఇలా ఉండాలి? ఎన్ని లక్షలు ఖర్చైనా సరే తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం తెలంగాణ బిడ్డల వైద్యం కోసం వెనుకడుగు వేయదు. ఇక రైతు లేనిదే మనకు జీవితం లేదు. అలాంటి రైతుకు గౌరవం దక్కాలి. తెలంగాణలో రైతన్నకు ఆత్మగౌరవం కోసం తెలంగాణ రక్షణ సేన అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికీ కల్లాల దగ్గరే వడ్లు ఉన్నాయి. కొనుగోలు కేంద్రాలు తెరవమని రైతులు ధర్నా చేయాల్సిన పరిస్థితి. అసలు రైస్ ను ఎగుమతి చేసే పరిస్థితి ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. అందుకోసం ఒక కమిటీ ఏర్పాటు చేసి రైతుల పండించే బియ్యాన్ని ఎక్స్ పోర్ట్ చేయవచ్చు. జనంబాటలో మేము ఒక రైతును కలిశాం. నాలుగు రోజులుగా మక్కాలు కొనటం లేదంటూ కొనుగోలు కేంద్రం వద్దనే ఉన్నానని చెప్పారు. ఆ మరుసటి రోజే ఆ రైతు అదే మక్క కుప్పపై కుప్పకూలి చనిపోయాడు. అంటే మన దేశంలో రైతు ప్రాణానికి విలువ లేకుండా పోయింది. ఆ సంఘటన ఇప్పటికీ కూడా నన్ను కలవరపాటుకు గురిచేస్తోందని అన్నారు.

రైతన్నలకు మేలు చేసే విషయంలో మేము చాలా సీరియస్ గా పనిచేస్తున్నాం. ఇక మేము ఎంచుకున్న మరో అంశం ఉపాధి. మన రాష్ట్రంలో ఉపాధి అంటే ఒక జోక్ అయిపోయింది. యూత్ ఏం కోరుకుంటున్నారో ప్రభుత్వానికి అర్థం కావటం లేదు. ఇతర దేశాల్లో ప్రభుత్వాలు అక్కడి యూత్ ఆలోచనలు ప్రోత్సహిస్తుండటంతో తక్కువ వయసులోనే వారంతా మిలియనీర్లు అవుతున్నారు. 18-25 ఏళ్ల లోపు ఉన్న జెన్ జీ ని నేను నమ్ముతున్నా. వారి ఆలోచనకు అండగా నిలవాలని మేము అనుకుంటున్నాం. జెన్ జీ తో పాటు 25-45 ఏళ్ల లోపు పాటు మంచి ఆలోచన తో వస్తే వారికి ప్రభుత్వమే 2 లక్షల నుంచి 20 కోట్ల వరకు రుణం ఇస్తుంది. యువత జాబ్ చేయటం కాదు. జాబ్ ఇచ్చేలా సిద్ధం కావాలి. మన దగ్గర నుంచి కూడా ఒక గూగుల్, వాట్సాప్ లాంటి సంస్థలు రావాలి. మన రాష్ట్రంలో అన్ని సంస్థల నుంచి కూడా పదివేల కోట్ల ఆదాయం రావటం లేదు. ప్రభుత్వం దీనిపై సరైన దృష్టి పెడితే ఒకటి, రెండు కంపెనీలు సక్సెస్ అయిన సరే రాష్ట్రానికి చాలా ఆదాయం వస్తుంది. ఉద్యోగాలకు సంబంధించి మొన్న నేను 4 లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్ అంటే చాలా ప్రశ్నలు వచ్చాయి. కానీ ఎస్సీ, ఎస్టీ, ఫిజికల్లీ హ్యాండిక్యాప్ బ్యాక్ లాగ్ పోస్టులు చాలా ఖాళీ ఉన్నాయి. వాటన్నింటినీ నింపి ప్రభుత్వ శాఖలను బలోపేతం చేయాల్సి ఉంది. ఇక సీనియర్ సిటిజన్స్ కోసం కూడా మన దేశంలో ఒక శాఖ ఉండాలని అన్నారు.

సీనియర్ సిటిజన్స్ కు ఉన్న హక్కులకు సంబంధించి పోలీసులకు కూడా అవగాహన లేదు. వారి కంప్లైట్ ఇస్తే దాన్ని ప్రత్యేకంగా టేకాఫ్ చేయాల్సి ఉంటుంది. 65 ఏళ్లు దాటి రిటైర్డ్ అయిన ఐఏఎస్, ఐపీఎస్ లకు కూడా బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదు. మంచి ఆరోగ్యం, ఆలోచన విధానం ఉన్న వాళ్లకు రుణాలు ఇవ్వకపోవటం దారుణం. మా ప్రభుత్వం వచ్చాక సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. అదే విధంగా నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు కావాల్సిన అన్ని ప్రణాళికలు మా వద్ద ఉన్నాయని వెల్లడించారు.

**కేసీఆర్ ను వ్యక్తిగతంగా విమర్శించలేదు**

కేసీఆర్ లేకపోతే తాను లేనని తాను విమర్శించేది తన తండ్రి కేసీఆర్ ను కాదని..బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ను మాత్రమేనని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. హైదరాబాద్లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ వేదికగా కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్తు కార్యాచరణను అత్యంత భావోద్వేగంతో, స్పష్టమైన వ్యూహంతో ప్రకటించారు. తండ్రి చాటు బిడ్డగా కాకుండా, ఒక స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదిగుతానని ధీమా వ్యక్తంమ చేశారు. తెలంగాణ సమాజంలో అన్ని అడ్డంకులను దాటుకొని తెలంగాణ రక్షణ సేన పేరుతో ఒక బలమైన రాజకీయ ప్లాట్ఫామ్ను ఏర్పాటు చేశామని కవిత ప్రకటించారు.గత 20 ఏళ్లుగా సేవలందిస్తున్న తెలంగాణ జాగృతి ఇకపై కూడా స్వచ్ఛంద సంస్థ గానే కొనసాగుతుందని, రాజకీయ పోరాటాల కోసం మాత్రం రక్షణ సేన రంగంలో ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. సర్వోదయ తెలంగాణ సాధనే లక్ష్యంగా తమ పార్టీ అన్ని వర్గాల సమస్యలపై గొంతుకగా మారుతుందని భరోసా ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వాల హయాంలో రైతు ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. జాగృతి జనబాట లో తాను కలిసిన ఒక రైతు, మరుసటి రోజే పంట కొనుగోలు కేంద్రం వద్ద గుండెపోటుతో మరణించడం తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశంలో ఒక రైతు మరణం కేవలం చిన్న వార్తగా మిగిలిపోవడం విచారకరమని, తమ ప్రభుత్వం వస్తే రైతును నిజమైన రాజుగా మారుస్తామని ఆమె ప్రతిన పూనారు.సర్వోదయ తెలంగాణ సాధన కోసం పాంచజన్యం అనే ఐదు అంశాలతో కూడిన ప్రత్యేక కార్యక్రమాన్ని కవిత ప్రకటించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులపై తాము యుద్ధ భేరీ మోగిస్తామని, ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. సమాజంలోని అసమానతలను తొలగించి, సమగ్ర అభివృద్ధి సాధించడమే ఈ పాంచజన్యం ఉద్దేశమని ఆమె వెల్లడించారు.నేటి రాజకీయాల్లో, పరిపాలనలో మదర్లీ టచ్ ) లోపించిందని కవిత అభిప్రాయపడ్డారు. నేను మా అమ్మలాగా పరిణితి చెందాలని భావిస్తున్నాను. ప్రభుత్వాలకు అమ్మతనం లేదు కాబట్టే ప్రజల కష్టాలు వారికి పట్టడం లేదు అని ఆమె ఘాటుగా విమర్శించారు. పరిపాలనలో మానవీయ కోణం ఉండాలని, అప్పుడే ప్రజలకు అసలైన న్యాయం జరుగుతుదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం వచ్చాం అన్ని అడ్డంకులను దాటుకొని తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ ప్లాట్ ఫామ్ ను ఏర్పాటు చేసుకున్నాం.

20 ఏళ్ల పాటు సాగిన తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థగా అలాగే కొనసాగుతుంది.

## రేపు తెలంగాణ కేబినెట్ భేటీ

-మొదటిపేజీ తరువాయి

ఇటీవల భేటీలో తీసుకున్న కీలక నిర్ణయాలు ఇవే : ఇటీవల జరిగిన సమావేశంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు నామినేట్ పద్ధతిన పాలక వర్గాలను నియమించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గచ్చిబౌలి స్టేడియాన్ని పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేయాలని కేబినెట్? నిర్ణయించింది. అదే విధంగా ఉద్యోగులకు సంబంధించిన రిటైర్మెంట్ బెనిఫిట్స్? సహా పలు కీలక అంశాలపై ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

## 'జాబ్ క్యాలెండర్ ప్రకారం ఒక్క ఉద్యోగమైన భర్తీ చేశారా?'

-మొదటిపేజీ తరువాయి

ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులతో ఇంటరాక్ట్ అయ్యారు హరీష్‌రావు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. 'నిరుద్యోగులు నోటిఫికేషన్ వద్దంటున్నారని సీఎం రేవంత్ చెబుతున్నారు. కానీ నిరుద్యోగులు నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ తీసుకువచ్చి మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలని నమ్మించారు. ఆనాడు నమ్మించి..నేడు వంచించడం కాంగ్రెస్ నైజం. సెంట్రల్ లైబ్రరీలో పోలీసులతో నిరుద్యోగులపై రేవంత్ దాడి చేయిస్తున్నారు. దీ=కా హయాంలో 1.60 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశాం. కాంగ్రెస్ వచ్చాక భర్తీ చేసింది కేవలం 16 వేల ఉద్యోగాలని సీఎం రేవంత్ అసెంబ్లీలో చెప్పారు. మిగిలిన 1.84 లక్షల ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేస్తారో సీఎం సమాధానం చెప్పాలి. పోలీస్ శాఖలో 19 వేల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని డీజీపీ చెప్పారు. మరి 5 వేల ఉద్యోగాలకే ప్రభుత్వం అనుమతి ఇచ్చి..మిగతా 14 వేల పోస్టులను ఎందుకు ఆపుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో 40 వేల పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేశాం. విద్యా కమిషన్ రిపోర్ట్ని సీఎం రేవంత్ ఎందుకు బయటపెట్టడం లేదు. రాష్ట్రంలో 30 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నాయి. మెగా డీఎస్సీసీ కాస్త దగా డీఎస్సీ అయిపోయింది. రేవంత్ నీ డ్రామాలు బంద్ చేయి. చిల్లర మాటలు కాదు కావాల్సింది...జాబ్ నోటిఫికేషన్ కావాలి. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ అయి చిత్తు కాగితం అయింది. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఒక్క ఉద్యోగమైన భర్తీ చేశారా?, నీ కోసం పని చేసిన నిరుద్యోగులే రేపు రేవంత్ని బొందపెడతారు. తక్షణమే జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి. లేదంటే నిరుద్యోగులతో సెక్రటేరియట్ ని ముట్టడిస్తాం' అని హెచ్చరించారు.

## కవిత పార్టీలోకి వలసలు




-మొదటిపేజీ తరువాయి

ప్రారంభించడానికి ముందే బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు.. కవితకు మద్దతు తెలిపారు. ఈ క్రమంలోనే తాజాగా మరో మాజీ మంత్రి బోడ జనార్దన్.. కల్వకుంట్ల కవితతో భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలోనే తన అనుచరులతో కలిసి అతి త్వరలోనే టీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు బోడ జనార్ధన్ స్పష్టం చేశారు.హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ నేత బోడ జనార్ధన్ కీలక చర్చలు జరిపారు. త్వరలోనే తన ఫ్యాన్స్, మద్దతుదారులతో కలిసి టీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో టీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని బోడ జనార్ధన్ పేర్కొన్నారు.మంచిర్యాల జిల్లా చెన్నూరు శాసనసభ నియోజకవర్గం నుంచి బోడ జనార్దన్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా బోడ జనార్ధన్ పని చేశారు. సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో తెలంగాణ రక్షణ సేన పార్టీని బలోపేతం చేయడానికి.. టీఆర్ఎస్ పార్టీని విస్తరించేందుకు తన వంతు కృషి చేస్తానని బోడ జనార్ధన్ తెలిపారు.సీనియర్ నేత అయిన బోడ జనార్ధన్ టీఆర్ఎస్ పార్టీలో చేరడంతో ఆ పార్టీకి కొత్త ఉత్సాహం రానుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన బోడ జనార్ధన్.. ప్రస్తుతం మంచిర్యాల జిల్లాలో ఉన్న చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున కీలక వ్యక్తిగా ఎదిగారు. రాజకీయాల్లో అనుభవం ఉన్న నేతగా టీఆర్ఎస్ పార్టీలో చేరుతుండటంపై ఆ పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది.

## 10 న ప్రధాని తెలంగాణ పర్యటన

-మొదటిపేజీ తరువాయి

పార్క్ వంటి కీలక ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. అదేవిధంగా హాఫీజ్పేట్, జోగులాంబ ప్రాంతాల్లో రైల్వే స్టేషన్లు, జాతీయ రహదారుల అభివృద్ధి వంటి కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు. భవిష్యత్తులో వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, ఎయిర్పోర్ట్ వంటి మరిన్ని ప్రాజెక్టులు కూడా రాబోయే దశలో అమలులోకి తీసుకువస్తారని అన్నారు.

ఇక రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దుర్భరంగా మారింది. నెల మొదటి తేదీకి జీతాలు అందకపోవడం, టీచర్లకు వేతనాలు ఆలస్యమవడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయి. 2015 తర్వాత పీఆర్సీ బకాయిలు ఇంకా పెండింగ్లోనే ఉన్నాయి. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన ప్రయోజనాలు కూడా ఆలస్యంగా అందుతున్నాయి. హైకోర్టు జోక్యం చేసుకున్న తర్వాతే, నాలుగు వారాల్లోగా ఇవ్వాల్సిందేనని కోర్టు మొట్టికాయలు వేస్తే గాని కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం రాలేదు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తుంది. ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో కూడా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి. ఉద్యోగులను కార్పొరేషన్ సిబ్బందిగా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలి. గత ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చలేదు. ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే మార్గంలో నడవకూడదు. ప్రకటనలు చేయడం కాకుండా, వెంటనే అమలు చేయడం అవసరం. కార్మిక సంఘాల పోరాటంతో ప్రభుత్వం కొంత వెనక్కి తగ్గి ప్రకటన చేసినప్పటికీ, పూర్తి స్థాయిలో అమలు జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు విషయంలో ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. ప్రజలు ఇప్పటికీ ఆ హామీల అమలుకై ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా రైతుల పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉంది. నేను స్వయంగా పలు వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించాను. అక్కడ వరి ధాన్యం కుప్పలుగా పేరుకుపోయి ఉండటం, వర్షాల వల్ల పంట నష్టపోవడం వంటి దృశ్యాలు కనిపించాయి. సరైన సమయంలో లారీలు, ట్రక్కులు అందుబాటులో లేకపోవడం వల్ల ధాన్యం లిఫ్టింగ్ ఆలస్యమవుతోంది.కొన్ని చోట్ల రైస్ మిల్లర్లు, మధ్యవర్తులు మరియు కొందరు అధికారులు కలిసి రైతులను నష్టపరుస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (ఓూఖ) కంటే తక్కువ ధరకు రైతులు తమ పంటను అమ్ముకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది పూర్తిగా అన్యాయం. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రైతుల సమస్యలను పరిష్కరించాలి.వరి రైతులే కాకుండా, మొక్కజొన్న రైతులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి పంటలను కూడా ప్రభుత్వం ఓూఖ ప్రకారం కొనుగోలు చేయాలి. రైతులకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత. కాబట్టి రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# కుట్టుమిషన్ల పంపిణీలో అక్రమాలు

**మెదక్ :** ఒక్కో నియోజకవర్గానికి వెయ్యి కుట్టుమిషన్ల పంపిణీపై అప్పుడే అనుమానాలు మొదలయ్యాయి. రూ.కోట్లు పక్కదారి పట్టించేందుకే ఇలాంటి పథకాలను తీసుకొస్తున్నారంటూ విమర్శలు వస్తున్నాయి. గతంలో పలు పథకాలను అమలు చేసే సందర్భంలో టెండర్ల నుంచి మొదలుకుని లబ్ధిదారుల ఎంపిక వరకు తీవ్ర విమర్శలు వచ్చిన సందర్భాలను వారు ఎత్తిచూపుతున్నారు. తాజాగా ప్రతి ని యోకవర్గానికి వెయ్యి కుట్టుమిషన్లను అందిస్తామంటూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొ న్నం ప్రభాకర్ ప్రకటించిన నేపథ్యంలో అం దరిలోనూ మరోసారి చర్చను రేకెత్తించింది. ఈ పథకంలోనూ అవినీతి, అక్రమాలు జరుగుతాయని కొందరు చర్చించుకుంటున్నారు.గతంలో పలు కొత్త పథకాలు అమలు చేయడంలో వచ్చిన ఆరోపణలు, లబ్ధిదారుల ఎం పిక, టెండర్ల ఎంపికలో వెల్లువెత్తిన అక్రమాలు, అవినీతి ఆరోపణలు వచ్చిన నేప థ్యంలో కుట్టుమిషన్ల పంపిణీలో ఇలాంటి వాటికి ఆస్కారం ఉండకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈ సందర్భంగానే రాజకీయ విశ్లేషకులు, మేధావులు, ప్రజలు పలు సూచనలు చేస్తున్నారు. బీసీల్లోని నిరుపేదలకు కుట్టుమిషన్లన అందిం చాలనేది అందరూ స్వాగతిస్తున్న అంశమే.అయితే ఇలా కుట్టుమిషన్లను అందించే ప్రక్రియలో పారదర్శకత, మార్గదర్శకాల అమలు పైనే అందరూ చర్చిస్తూ అవినీతి, అక్రమాలకు ఇక్కడే శ్రీకారం చుడతారనే అనుమానా లను వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాలకుగాను ఒక్కో నియోజవర్గానికి వెయ్యి కుట్టుమిషన్లను అందించి.. బీసీ నిరుపేద కుటుంబాలకు ఉపాధిని పెం పొందించేలా చూడటానికి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కుట్టుమిషన్ల పంపిణీని చేపట్టనున్నారు. అంటే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1.20 లక్షల కుట్టుమిషన్లను పం పిణీ చేయనున్నారు.వాస్తవానికి టెండర్ల విషయంలో ఏదైనా అవినీతికి ఆస్కారం కలుగుతుంది. టెండరుదారుల అర్హతలను నిర్ణయించడమే ఈ అక్రమాలకు శ్రీకారం చుడుతుంది. గతంలోలాగా ఆంధ్రాకు చెం దిన బడా కాంట్రాక్టర్లకు ఈ టెండర్లు దక్కేలాగా అర్హతలు ఉండకుండా కనీసం ఐదారు గురికి అదీ తెలంగాణవారికి టెండర్లు వచ్చేలాగా అర్హతలను నిర్ణయిస్తే అవినీతికి ఆస్కా రం లేకుండా ఉంటుందని మేధావులు సై తం అంటున్నారు. అలాగే కుట్టుమిషన్లను సరఫరా చేసేవారిలో ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు) వారికికూ డా అవకాశం దక్కేలా చూడాలని వారంటున్నారు. దీంతోపాటు మహిళా వ్యాపారవే త్తలకు, 25 శాతం ఎస్సీ వ్యాపారవేత్తలకు టెండర్లు దక్కేలా మార్గదర్శకాలు రూపొందిస్తే స్థానికులకు వ్యాపార అవకాశాలు ఇచ్చి నట్టవుతుందని వారంటున్నారు.ఇక ఒక్కో కుట్టుమిషన్‌కు ధర ఎంత అనే ది నిర్ణయించడంలోనే అసలైన ఆరోపణలు వస్తాయని వారు సూచిస్తున్నారు. బహిరంగా మార్కెట్‌లో ఒక్కో కుట్టుమిషన్ ధర కంటే 1.20 లక్షల కుట్టుమిషన్లకు తక్కువ ధరకే వచ్చే అవకాశం ఉందని, ఇందుకోసం టెండరుదారులతో సమావేశం ఏర్పాటుచేసి ఎవరు తక్కువ ధరకు ఇస్తే వారికి టెండర్లు ఇవ్వాలని వారు సూచిస్తున్నారు. దీనివల్ల



ప్రభుత్వానికి (బీసీ సంక్షేమం) నిధులు మిగులుతాయని వారంటున్నారు. అలా కాకుండా గతంలో అనేక పథకాల విషయంలో జరిగినట్టుగానే ధరలను రెట్టింపు చేసి ప్రజా ధనాన్ని లూటీ చేసేలా లోపాయికారీ ఒప్పందాలకు వెళ్లకుండా చూడాలని వారం టున్నారు.ఇలా జరిగితే ప్రభుత్వంపై మరోసారి అవినీతి, అక్రమాల ఆరోపణలు, విమ ర్శలు రావడం ఖాయమని, దీనివల్ల ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి తలెత్తి అంతి మంగా ప్రభుత్వానికే నష్టం వాటిల్లుతుందని మేధావులు హెచ్చరిస్తున్నారు. దీనికితోడు లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత అవసరమని ప్ర జలు అంటున్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇతర పథకాల లబ్ధిదారుల ఎంపికలో వచ్చినట్టుగా అవినీతి ఆరోపణలు రాకుండా ఉండేలా బీసీల్లో ఉన్న కిందిస్థాయి వర్గాల నుంచి ఎంపిక జరగాలని వారంటున్నారు. రాజకీయ పక్షాల ప్ర భావం ఉండకుండా.. పారదర్శకంగా ఎంపిక ఉండాలని ప్రజలు కోరుతున్నారు.రైతు బంధులాగా నేరుగా బెనిఫిట్ ట్రా న్స్ఫర్ (డీబీటీ) విధానం అయితే మరీ మం చిదని మేధావులు సూచిస్తున్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసి వారి బ్యాంకు ఖాతా ల్లోకి కుట్టుమిషన్‌కు నిర్ణయించిన ధర మొ త్తాన్ని బదిలీ చేస్తే ప్రభుత్వం గుర్తించిన టెండరుదారుల నుంచి వారే నేరు గా కుట్టుమిషన్లను కొనుగోలు చేసే అవకాశం ఉంటుం ది. పైగా లబ్ధిదారుల అవసరాలమేరకు సొంతంగా మరికొం త డబ్బు కలిపి కొత్త కొత్త సౌకర్యాలతో ఉన్న కుట్టుమిష న్లు కొనుగోలు చేసుకునే అవకాశాం కల్పిస్తే మరింత ఉపయుక్తంగా ఉం టుందని ప్రజలు అంటున్నారు.ఇదీ కాకుం డా రాష్ట్రం మొత్తం ఒకరిద్దరు కాంట్రాక్టర్లకు అప్పజెప్పకుండా మొత్తం 33 జిల్లాలకు ఒకరిద్దరి చొప్పున కుట్టుమిషన్ల సరఫరాదారు లు ఉండేలా జాగ్రత్త వహిస్తే మరింత పారదర్శకంగా ఉంటుందని రాజకీయ విశ్లేషకు లు అభిప్రాయపడుతున్నారు. జిల్లాల వారీ గా కాంట్రాక్టర్లను ఎంపికచేస్తే స్థానికంగా ఉండే ఎంఎస్ఎంఈలకు అవకాశంగా ఉం టుందని వారంటున్నారు. ఇక ప్రభుత్వం ఏం చేస్తుందో.. ఎలా చేస్తుందో.. చూడాలి..!అంతంత మాత్రంగానే ఉన్న బీసీ సంక్షే మ శాఖ బడ్జెట్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 1.20 లక్షల కుట్టుమిషన్ల పం పిణీ కోసం సుమారు రూ.100 కోట్ల వరకు ఖర్చు పెట్టాలనే ఆలోచనతో ప్ర భుత్వం ముందుకు వెళ్తున్నట్టు సమాచారం. ఒక్కో కుట్టుమిషన్‌కు సుమారు రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు ఖర్చు పెట్టే అవకాశం ఉంది. కాస్త అధునాతన సౌకర్యాలతో ఉండే కుట్టుమిష న్లను ఎంపిక చేసుకుంటే మరింత ఎక్కు వ ధర ఉండే అవకాశం ఉంది. మొత్తం గా సుమారు రూ.100 కోట్ల వరకు ఖర్చు చేసే ఈ కుట్టుమిషన్ల పంపిణీలో అవినీతికి, అక్రమాలకు తావీయకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆచంట ఎమ్మెల్యే పితానికి నాయకులు ఘనసత్కారం

**పోలిట్ బ్యూరో సభ్యుడిగా మూడోసారి బాధ్యతలు**

**భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలి పార్టీ సేవలకు తగిన గుర్తింపు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**ఆచంట ఎమ్మెల్యే పితానికి శుభాకాంక్షలు**



**పోడూరు, ( ప్రజాజ్యోతి ), - ఏప్రిల్ -02 ::** మాజీ మంత్రి, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ ప్రతిష్ట, బలోపేతం, కార్యదీక్ష, నిజాయితీ, నిబద్ధత, సమాలోచన కలిగిన సీనియర్ నేతగా రాష్ట్రంలో పేరుందారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆయన సేవలను గుర్తించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడిగా మూడవ సారీ నియమితులై ప్రమాణస్వీకారం చేయడం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా ఆచంట నియోజకవర్గం, ఆయా మండలాల కూటమి నాయకులు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు, ఆచంట నియోజవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు రుద్రరాజు రవిరాజు మాట్లాడుతూ టిడిపి బలోపేతానికి అహర్నిశలు కృషి చేసే నాయకులకు గుర్తింపు దక్కుతుందని, అందులో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ముందు వరుసలో ఉంటారని అందువలననే టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మూడో పర్యాయం టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడిగా ఎంపిక చేశారన్నారు. వారికి ఆచంట నియో జకవర్గం కోటమి నాయకుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు..భవిష్యత్తులో ఆయన, ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి నాయకులతో కలిసి సాలువాను కప్పి పుష్పగుచుం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రమేష్ రాజు, పెనుగొండ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల లోకేష్, పెనుగొండ మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు మరియు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# కాకినాడ జిల్లా కాకినాడ




**(ప్రజా జ్యోతి) స్టాఫ్ రిపోర్టర్** విపత్తుల అనంతరం ప్రజలు ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు ప్రారంభించాలి.. ుఫానులు, ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం సన్నద్ధం కావాలి. వీప్రాణ, ఆస్తి నష్టం చోటు చేసుకోకూడదనే లక్ష్యంతో తుఫానులు, విపత్తుల సమయలలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి..జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్. జిల్లాలో తుఫానులు, వరదలు ఇతర ప్రకృతి విపత్తులు సమయంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా అప్రమత్తంగా ఉండడంతో పాటు యుద్ధ ప్రాతిపదికన సహా యం చర్యలు చేపట్టేందుకు అధికారులు పూర్తి సన్నద్ధతతో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో తుఫానులు, వరదలు ఇతర విపత్తులు సమయంలో చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ హరేంధి రప్రసాద్.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, రెవెన్యూ, అగ్నిమాపక, జిల్లా పరిషత్, ము న్సిపల్ కార్పొరేషన్, పౌరస రఫరాలు, విద్యుత్తు, రోడ్డు భవనాలు, వైద్య ఆరోగ్యం, పోలీస్ ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

# పాలకొల్లు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ గా కె రత్న మాణిక్యం బాధ్యతలు స్వీకారం



**పాలకొల్లు: ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. మే 2.** పాలకొల్లులోని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలకు ప్రిన్సిపాల్ గా డాక్టర్ కె రత్న మాణిక్యం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చింతూరు ప్రిన్సిపల్గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ కె. రత్నమాణిక్యం ఎఫ్ఏసీ ప్రిన్సిపల్గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల సీపీడీసీ కార్యదర్శి డాక్టర్ బి.వి. రాఘవయ్య మాట్లాడుతూ, డాక్టర్ రత్నమాణిక్యం అనుభవం, నాయకత్వం కళాశాల అభివృద్ధికి తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీ టి. కృష్ణ మాట్లాడుతూ కొత్త ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో కళాశాల మరింత ప్రగతి సాధిస్తుందని, విద్యార్థుల శ్రేయస్సుకు అనేక కార్యక్రమాలు చేపడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్గా బాధ్యతలు తీసుకున్న కె. రత్నమాణిక్యం మాట్లాడుతూ తనకు ఇటువంటి అవకాశం కల్పించిన ఉన్నత విద్యాశాఖా కమిషనర్ డా నారాయణ భరత్ గుప్తా,జాయింట్ డైరెక్టర్ డా సిహెచ్ కృష్ణ , స్థానిక శాసన సభ్యులయిన జలవనరుల శాఖామంత్రి వర్యులు నిమ్మల రామానాయుడుకు అయన కృతజ్ఞతలు తెలిపారు .తమపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, కళాశాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అయన పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు, సిబ్బందితో సమన్వయంగా పని చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి యామిని,ఐక్యూఏసి కోఆర్డినేటర్ కె భద్రాచలం,తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూసి వెంకటస్వామి, జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం రామకృష్ణ, అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ ఉషారాణి, అధ్యాపకులు డాక్టర్ వి విజయలక్ష్మి, జి డి శ్రీనివాసరావు,పి శ్రీనివాసరావు, ఏ వంశి సుబ్బరాయన్ ,సి హెచ్ రవికుమార్ ,కె పార్ధసారధి,బి రామలక్ష్మి ,కె శివకృష్ణ ,బి రమేష్ కుమార్ ,వి శిరీషా ,డి మన్మధరావు ,పి దుర్గేశ్వరి ,కె స్వర్ణలత ,బి ఆశా జ్యోతి ,పి దుర్గారావు ,వి రమేష్ ,కె రోహిత్,పి జోత్స్నాశ్రీ ,డి హెప్సిరాణి,యం దివ్య ,జి వేణుమాధురి ,యం శిరీషా ,యస్ శ్రీదేవి ,సూపరిండెంట్ శ్రీమతి బి కనకలక్ష్మి,సీనియర్ అసిస్టెంట్ రమణమూర్తి ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించన ఎమ్మెల్యే





ఎంజీఆర్.
తేది. 02/05/2026.

**ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.** పాతపట్నం ,హిరమంలం మండలాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం మండలం తామర గ్రామానికి చెందిన పడాల వెంకటరమణ అనారోగ్యం కారణంగా మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ అలాగే హిరమండలం మండలం గొట్ట గ్రామం మాజీ సర్పంచ్ చాపల రామారావు సతీమణి చాపల కాంతమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఎమ్మెల్యే తో పాటు ఆ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యా విజయోత్సవం.. టాపర్లకు ఎంపీటీసీ సత్కారం

**మెరుగైన విద్యా ప్రమాణాలతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యం : ఎంపీటీసీ కరకా వెంకటరమణ**




**మోతుగూడెం, మే 2 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా డొంకరాయి గ్రామంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాల సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ మాట్లాడుతూ మెరుగైన విద్యా ప్రమాణాలు, నాణ్యమైన బోధనతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడంపై ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. అలాగే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులు పల్లాల సుబ్బలక్ష్మి (525), పల్లాల బేబీకుమారి (517), పాంగి మిల్ఖాసరాణి (502)లకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కె దక్కుతుందని వెంకటరమణ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసిన 100 రోజుల ప్రణాళిక, ఉపాధ్యాయ సిబ్బంది కొరత తగ్గింపు, డీఎస్సీ ద్వారా నియామకాలు వంటి చర్యల వల్ల ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందని వివరించారు. మంగంపాడు బాలుర ఆశ్రమ పాఠశాల 100 శాతం ఫలితాలు సాధించగా, డొంకరాయి జిల్లా పరిషత్ హైస్కూల్ కూడా దాదాపు శతశాతం ఫలితాలు నమోదు చేయడం బొడ్డగండి పంచాయతీకి గర్వకారణమన్నారు. గుర్తేడు మండలంలో డొంకరాయి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని బి. రిశీత 540 మార్కులతో మండల టాపర్గా నిలవడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఇదే ఉత్సాహంతో మరింత కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఎన్. రఘుబాబు, ప్రధానోపాధ్యాయులు పల్లాల ఎర్రంరెడ్డి, ఉప ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఏ. వసంత, గణిత ఉపాధ్యాయులు సాదల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఈఎంఆర్ఎస్ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ నోక్షితకు ఐటీడీఏ పీవో అభినందనలు

**ఏజెన్సీ గర్వించేలా ఫలితాలు సాధించాలి: ఐఏఎస్ శుభమ్ నోఖ్వాల్**



**ఎటపాక, మే 02 (ప్రజాజ్యోతి):** ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఆరో తరగతి ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి చింతూరు డివిజన్ ఖ్యాతిని చాటిన కుంజా నోక్షితను చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ శుభమ్ నోఖ్వాల్ ఐఏఎస్ శనివారం ప్రత్యేకంగా అభినందించారు. ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో,జాతీయ నాయకులు మడివి నెహ్రూ నేతృత్వంలో శనివారం ఐటీడీఏ కార్యాలయంలో ఈ అభినందన కార్యక్రమం జరిగింది. ఎటపాక మండలం గన్నవరం కాలనీ ఎంపీపీ పాఠశాలలో ఐదో తరగతి చదువుతూ, రాష్ట్రస్థాయి ఎంట్రెన్స్ టెస్ట్లో టాపర్గా నిలిచిన నోక్షితను పీవో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పీవో శుభమ్ నోఖ్వాల్ మాట్లాడుతూ.. చదువులో ఇదే పట్టుదలను కొనసాగించి.

## మేడే స్ఫూర్తితో హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడదాం: సిఐటియు పిలుపు

**హోళగుంద, మే 2, ప్రజా జ్యోతి న్యూస్-** "కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను



కాలరాసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయనీ,మేడే స్ఫూర్తితో ఆ హక్కుల పరిరక్షణకు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలి" అని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు.శనివారం హోళగుంద మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మూడు ప్రధాన ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు నాయకుడు నాగరాజు జెండాను ఆవిష్కరించారు.అదేవిధంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో హమాలీ నాయకుడు నాగరాజు సిఐటియు జెండాను ఆవిష్కరించి కార్మిక గీతాలను ఆలపించారు.అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ, కార్మిక వర్గం బానిసత్వానికి, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా 140 ఏళ్ల క్రితం ప్రాణత్యాగాలు చేసి 8 గంటల పని విధానాన్ని సాధించుకున్నారని గుర్తుచేశారు. అలాగే 1927లో బ్రిటిష్ పాలనపై పోరాడి ట్రేడ్ యూనియన్ హక్కులను సంపాదించుకున్న చరిత్ర కార్మికులదని కొనియాడారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి మేడేను కేవలం వేడుకగా కాకుండా, హక్కుల పరిరక్షణ కోసం 'ప్రతిజ్ఞా దినం'గా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. చట్టాల రద్దుకు వ్యతిరేకంగా మిలిటెంట్ తరహా పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో హమాలీ నాయకులు దేవన్న, సన్నముకయ్య, సలీం, గురుపాద, అబ్దుల్, ఈరన్న, సిమెంట్ హమాలీలు మరియు ఇతర కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా రెండవ రోజు ప్రతిష్ట మహోత్సవం





**వేద పండితులైన రవి శర్మ చేత నిర్వహణ**
**కార్యక్రమం నందు పాల్గొన్న గ్రామ పెద్దలు,వైశ్యులు**
**భక్త సులభేశ్వరుడు, కాత్యాయని అమ్మవారికి నామకరణం --**

**మే 2 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలంలోని నక్కవానిపల్లి గ్రామంలో జరుగుతున్న ప్రతిష్ట మహోత్సవం రెండో రోజు అత్యంత వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆవాహిత దేవి దేవత పూజలు, గణపతి, సుబ్రహ్మణ్య, ఆదిత్యాది నవగ్రహ హవనాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. అలాగే సర్పసూక్త హోమం, దుర్గా హోమం, నందీశ్వర మూలమంత్ర హోమం, లలిత సహస్రనామ హోమం, రుద్ర హోమం తదితర అంగస్పర్శ కాలహోమాలు విశేషంగా జరిగాయి. అదేవిధంగా ధాన్యాదివాసం, 25 మహానదుల పుణ్య జలాలతో మహా స్నపనం, పంచాశయ్యాది వాసం, వేద స్వస్తి మహా నైవేద్యం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాల నడుమ సంగీతార్చన, ఏకాంత సేవ, మహా మంగళనీరాజనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు. ఈ మహోత్సవానికి నంద్యాల జిల్లా ఎర్రగుడి ప్రాంతానికి చెందిన వేద పండితులు రవి శర్మ, సాయి శ్రవణ్ శర్మ, మణికంఠ శర్మ, ఎల్. పవన్ కుమార్ శర్మ, నాగేంద్ర ప్రసాద్ శర్మలు ఆధ్వర్యం వహించారు. గ్రామ పెద్దలు, వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు, వైశ్యులు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రత్యేకంగా వేద పండితుడు రవి శర్మ కుటుంబ సభ్యులు ఉపవాస దీక్షలతో అత్యంత నిష్ఠతో యజ్ఞయాగాలు నిర్వహిస్తూ ప్రతిష్ట మహోత్సవం ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. రెండో రోజు కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో వెలసిన స్వామివారికి శ్రీ శ్రీ శ్రీ భక్త సులభేశ్వరుడు అనే పేరు, అమ్మవారికి కాత్యాయని దేవి అనే

# టెన్త్ ఫలితాల్లో మండల టాపర్,500 మార్కులు పైబడిన విద్యార్థినివిద్యార్థులను, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఘనంగా సంత్కారించి జ్యోతుల శ్రీనివాసు

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం దుర్గాడ**




**(ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఈ విద్యాసంవత్సరంలో పదవతరగతిటఎస్ ఎస్ సిఊ పబ్లిక్ పరీక్షల్లో లి500 మార్కులు పైబడి ఉత్తీర్ణైన విద్యార్థినివిద్యార్థులను ,సదరు విద్యార్థులు 500 మార్కులు పైబడి ఉత్తీర్ణత సాధించడానికి కారుకులైన దుర్గాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లిప్రధానోపాధ్యాయిని, ఇతర. ఉపాధ్యా యునిఉపాధ్యాయులనులి శనివారం అనగా శనివారం దుర్గాడ లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జ్యోతుల శ్రీనివాసు ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన సభకు దుర్గాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శాఖ నాగేశ్వరరావుటనాగుఊ అధ్యక్షత వహించారు,ముఖ్య అతిథిగా జ్యోతుల శ్రీనివాసు హాజరైయి దుర్గాడ పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలలో 579 మార్కులు సాధించిన వులిశెట్టి సాయి ప్రియను సన్మానించి అనంతరం మిగిలిన 500 మర్కులు సాదచిన 30 మంది విద్యార్థినీ విద్యార్థులను,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో 500 మార్కులు సాధించడం మన ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి,మన పిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యులు కొణెదల పవన్ కళ్యాణ్,విద్యాశాఖమంత్రి నారా లోకేష్ కృషి పట్టుదలతో ప్రవేశపెట్టిన విద్యా సంస్కరణలు కారణంగానే దుర్గాడ హైస్కులు నందు చెప్పుకోదగ్గ ఉత్తీర్ణశాతం 93.5 శాతం వచ్చిందని తెలియజేశారు.విద్యార్థిని విద్యార్థులు ఎక్కువ శ్రమ,పట్టుదలతోనే ఇంత ఉత్తీర్ణత సాధ్యమైందని అదే విధంగా దుర్గాడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యను బోధించిన ప్రధానోపాధ్యాయులు,యితర. ఉపాధ్యాయనిఉపాధ్యాయులు ఎంతో శ్రమతో వారికి విద్యను బోధన చేయటం వల్లే 31 మంది విద్యార్థులకు 500 మార్కులు దాటి రావడం చాలా గర్వకారణంగా ఉన్నాదని ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు ఉపాధ్యాయుని ఉపాద్యాయుల సేవలను, విద్యార్థినివిద్యార్థుల శ్రమ పట్టుదలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామ జనసేనపార్టీ ఉపాధ్యక్షులు గొల్లపల్లి శివ ,దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ చైర్మన్ కందా శ్రీనివాసు ,మాజీ ఎంపీటీసీ సభ్యులు కొమ్మూరి కృష్ణ,ఆకుల వెంకట సాయి,జ్యోతుల వాసు, మేడిబోయిన శ్రీను,కాపారపు వెంకటరమణటపూసలుఊ,కోలా నారాయణరావు,వెలుగుల వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఫించన్లు పునరుద్ధరించండి మహాప్రభో

- సచివాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసిన లబ్ధిదారులు - అన్యాయంగా ఫించన్లు తొలగించారని ఆవేదన
- తొలగించిన పింఛన్లను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ - ఘటనా స్థలానికి చేరుకుని సర్దుమణిగించిన పోలీసులు
- రాజకీయ కక్ష సాధింపులతోనే నిలుపుదల చేశారంటూ బాధితుల ఆరోపణలు
- 10 సంవత్సరాల నుండి ఫించన్ అందుకుంటున్న తమను అనర్హులుగా ఎలా నిర్ధారించారని ఆగ్రహం
- సచివాలయాన్ని నిర్బంధించిన లబ్ధిదారులు






**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం గోకర్ణపల్లి గ్రామంలో 7 మంది పెన్షన్లను అధికారులు నిలిపివేశారు. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన ఎన్ని రామారావు ,సంపతిరావు వేదాంతి నాయుడు ,గురుగుబెల్లి బంతమ్మ ,సీపాన సూర్యనారాయణ , యారబాటి దాలయ్య ,సంపతిరావు నేపాలరాజు ,పాతిన జగన్నాథం ఎన్టీఆర్ భరోసా ఫించన్ తీసుకునేందుకు అనర్హులు అని ఈ ఏడాది జనవరి 3 వ తేదీన ఎంపిడిఓ వాసుదేవ రావు నోటీసులు జారీ చేశారు. ఎంపిడిఓ నోటీసులు మేరకు జనవరి 9 వ తేదీన సచివాలయం వద్దకు హాజరు కావాలని ఆదేశించగా లబ్ధిదారులు సచివాలయానికి చేరుకున్నారు. విచారణకు హాజరు కాగా ఎంపిడిఓ రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శి వీరి వద్ద నుండి సంతకాలు తీసుకున్నారు. విచారణ అనంతరం ఎంపిడిఓ వీరి పింఛన్లను నిలుపుదల చేశారు. దీంతో రాజకీయ కక్ష సాధింపులు కారణంగానే ఫించన్లు నిలుపుదల చేశారని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పది సంవత్సరాల నుండి ఫించన్లు అందుకుంటున్నామని ఇప్పుడు అనర్హులుగా ఎలా గుర్తించారని ప్రశ్నించారు. మూడు నెలలు నుండి ఫించన్ అందుకోవడం లేదని , ఈ నెల 5 వ తేదీలోగా ఫించన్ అందుకోవాలని లేనియెడల ఫించన్ తొలగించడం జరుగుతుందని సెర్ఫ్ నుండి తమకు మెసేజ్ వచ్చిందని ,అనర్హులు అయితే సెర్ప్ ఈ విధంగా ఎందుకు చెప్తుందని ప్రశ్నించారు. దీంతో లబ్ధిదారులు సచివాలయం ఎదుట బైటాయించి నిరసన వ్యక్తం చేసి సచివాలయ సిబ్బందిని నిర్బంధించారు. ఈ విషయం తెలిసిన పోలీసులు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని సర్దుమణిగించారు. ఎటువంటి సమస్యలు ఉన్నా అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలని నిర్బంధం చేయడం సరికాదని మందలించారు. ఎంపిడిఓ వివరణ : ఈ విషయం పై ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు ను వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి ,వెల్ఫేర్ అసిస్టెంట్ విచారణ చేపట్టి ఇచ్చిన నివేదిక మేరకు ఫించన్లు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. సమగ్ర విచారణ పూర్తి అయిన తరువాత సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

## వందవాగలిలో ఘనంగా వివాహ రిసెప్షన్

**నూతన వధూవరులను ఆశీర్వదించిన యువనేత బుసినే చంద్రశేఖర్**



**హోళగుంద, మే 02, ప్రజా జ్యోతి న్యూస్-** హోళగుంద మండలంలోని వందవాగలి గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన దక్షిణ స్వామి కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి తనయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బుసినే చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను పూలమాలలతో సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. తమ పిలుపు మేరకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన చంద్రశేఖర్ కు దక్షిణ స్వామి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువనేత చంద్రశేఖర్ తోపాటు స్థానిక వైసీపీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## డొల్లు వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.

తేది. 02/05/2026.




**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్.పాతపట్నం మండలం సోద గ్రామం మాజీ సర్పంచ్ డొల్లు శ్రీనివాసరావు చిన్నమ్మి దంపతుల కుమార్తె బాలమణి, సంతోష్ కుమార్ దంపతుల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ..ఆయనతో పాటు మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## మే 4 తేదీ నుంచి ఈ.అనసూయమ్మ మెమోరియల్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్




**హోళగుంద, మే 2, ప్రజా జ్యోతి న్యూస్:** హోళగుంద మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు మే 4వ తేదీ నుండి దివంగత శ్రీమతి ఇ.అనసూయమ్మ జ్ఞాపకార్థం, ఈ.బి.జి గోవింద్ గౌడ్ ఢ సన్స్ వారి ఆధ్వర్యంలో ఈ. అనసూయమ్మ మెమోరియల్ మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆమె తనయుడు టిడిపి యువ నాయకులు ఈ,రాజేంద్ర గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన తల్లి అనసూయమ్మ జ్ఞాపకార్థంగా, తండ్రి తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి ఈ గోవింద్ గౌడ్ సహాయ సహకారాలతో ఈనెల 4 వ తేదీ నుండి క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించే సంకల్పంతో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలలో మొదటి విజేతగా నిలిచిన జట్టుకు 50 వేల నగదు, రెండవ విజేతగా నిలిచిన జట్టుకు 30 వేల నగదు బహుమతిగా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొనందుకు ప్రవేశ రుసుము రు, 1499 నగుదును చెల్లించి తమ జట్ల పేర్లు నమోదు చేసుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా ఈ క్రీడా పోటీలను నిర్వహించేందుకు ఆర్గనైజర్లుగా బాగోడి శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మల్లికార్జున, హెచ్ మల్లయ్య, సిద్ధార్థ, షాలి అమాన్, మహమ్మద్ గౌస్ తదితరులు ఆర్గనైజర్లుగా ఉంటారని తెలియజేశారు. వివరాలకు 9908181943, 9603449491, 8500302923 ఈ ఫోన్ నెంబర్లకు సంప్ర దించాలన్నారు.

## నాటక రంగానికి యూత్ క్లబ్ నాటక పరిషత్ ప్రోత్సాహం అభినందనీయం.



కొంతేరు లో అఖిల భారత స్థాయి నాటిక పోటీలను ప్రారంభించిన మంత్రి నిమ్మల..పాలకొల్లు ప్రజా జ్యోతి ప్రతినిధి కొట్టి రామం మే 2 నాటక రంగానికి ప్రోత్సాహము నిర్వహణ కష్టమవుతున్న ఈ రోజులలో కొంతేరు యూత్ క్లబ్ నాటక పరిషత్ గత 44 ఏళ్లుగా అఖిల భారత స్థాయి నాటిక పోటీలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. యలమంచిలి మండలం కొంతేరులో మూడు రోజులపాటు జరగనున్న అఖిల భారత స్థాయి నాటిక పోటీలను మంత్రి నిమ్మల శుక్రవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో టీవీ,సినీ నటుడు నిర్మాత ఖండవల్లి అనిల్ అర్కాను మంత్రి నిమ్మల సన్మానించారు. యూత్ క్లబ్ నాటక పరిషత్ అధ్యక్షులు అంబటి మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు బోణం రవిబాబు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఆకుల వెంకట సాయి నర్సాపురం ఆర్డీవో దాసి రాజు జనసేన నియోజకవర్గం నాయకులు బోణం నరసయ్య బీజేపీ నాయకులు ఉన్నమట్ల కపర్ధి యూత్ క్లబ్ సహాయ కార్యదర్శి సుదర్శనం శ్రీనివాస్ సమన్వయకర్త గోడి మోహన్ రావు కోశాధికారి అంబటి నవీన్ చంద్ టిడిపి నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు యూత్ క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బి వి కే క్రియేషన్స్ నుంచి కాకినాడ వారి తితిక్ష నాటిక, శ్రీ కరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్ గుంటూరు వారి తరమిల్లి పోతున్నదో నాటికలను ప్రదర్శించారు. ఈ రెండు సందేశాత్మక నాటిక ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# బాధితుల గోల్డ్ కాజేసిన కీర్తన గోల్డ్ లోన్స్

**గుంతకల్లు మే 2 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర మెయిన్ రోడ్డు లో ఉన్న కీర్తన ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు గుంతకల్లు పట్టణానికి చెందిన బోయ సరోజ 15 తులాల బంగారం కీర్తన ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నందు కుదువ పెట్టి 4 లక్షలు లోను తీసుకున్నారు. మొత్తం వడ్డీతో కలుపుకుని 7 లక్షలు బాకీ అయినట్లు కీర్తన ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ గుంతకల్లు వారు 15-11-2024 న నోటీసు ఇచ్చారు. అనంతరం కీర్తన ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ గుంతకల్లు నందు పనిచేస్తున్న కీర్తి అను అమ్మాయి మరియు ఆమె భర్త కలిసి బోయ సరోజ ఇంటికి వచ్చి మీ బంగారం రెన్యువల్ చేస్తామని, నెలలోపు డబ్బులు తీసుకుని రమ్మని చెప్పి నాతో సంతకా లు చేయించుకుని వెళ్లిపోయారని సరోజ తెలిపారు. నాకు చదువు రాదు కాబట్టి వారు చెప్పిన మాట విని సంతకము చేశాను, వారు తెలిపిన ప్రకారము 2025 జనవరి 20వ తేదీ డబ్బులు కట్టడానికి వెళితే కీర్తన ఫైనాన్స్ వారు బంగారం కు సంబంధించిన మరియు ఆభరణాలు కలిగి న దాని విలువ మొత్తము వారు చూపమని చెప్పి మేనేజర్ వచ్చిన తర్వాత ఇస్తాము నీవు వచ్చి మాట్లాడుకోమని తెలిపి ఫైనాన్స్ సిబ్బంది నాతో నా దగ్గర ఉన్న ఆధారాలు కలిగిన కాగితాలను తీసుకోవడం జరిగింది. కానీ మేనేజర్ సాయంత్రం వరకు ఆరోజు రాలేదు నేను డబ్బు చెల్లిస్తాను నాకు బంగారు నగలు నాకు ఇవ్వమని అడిగిన నాతో వాదన పెట్టుకున్నారు. మధ్యలో గొడవలు జరిగిన ఒకటవ పట్టణ పోలీస్ వారు వచ్చి సిఐ సమక్షంలో పంచాయతీ జరిగింది. ఫైనాన్స్ కంపెనీ వారిని పిలిచి విచారణ జరిపి సంబంధించిన డాక్యుమెంట్ తీసుకురమ్మని చెప్పినారు. ఫైనాన్స్ కంపెనీవారు ఎటువంటి తీసుకురాలేదు నాటినుండి ఫిబ్రవరి నెల 2026 వరకు నాకు ఎటువంటి న్యాయం జరగలేదని ఈ విషయంపై డిఎస్పి కి కూడా చెప్పిన ఇంతవరకు నాకు న్యాయం జరగలేదు. సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల పోరాట సమితి వారిని కలుపుకొని నిన్న శనివారం రోజున కీర్తన ఫైనాన్స్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి అడిగితే మేనేజర్ లేదు అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెపుతున్నారని సరోజ తెలిపారు. కీర్తన ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి నా బంగారు నాకు ఇప్పించి పోలీస్ వారు కీర్తన ఫైనాన్స్ వారి పై చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయాలని పత్రికాముఖంగా బోయ సరోజ వేడుకున్నారు. సరోజ కు న్యాయం జరగకపోతే సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల పోరాట సమితి ద్వారా పోరాటం చేస్తామని సావిత్రిబాయి పూలే మహిళ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షురాలు తోక భారతి,టి. మల్లిక, లక్ష్మీదేవి, ఉమా, బి రామాంజనేయులు తెలిపారు.






# హత్య కేసులో మరో ముగ్గురు నిందితుల అరెస్టు

**కేసు వివరాలు వెల్లడించిన పోలీసు అధికారులు**

**హోళగుంద, మే 2, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద గ్రామానికి చెందిన జఫ్రుల్ల అనే వ్యక్తి హత్య కేసులో శనివారం మరో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు పత్తికొండ డిఎస్పి వెంకట్రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడిస్తూ మృతుడు జఫ్రుల్లా కనబడుటలేదని అతని తల్లి ప్యారిమా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏప్రిల్ 21 వ తేదీన సి.ఆర్.నెం.24/2026 యు/హెచ్ మ్యాన్ మిస్సింగ్ కేసు గా నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు.మిస్సింగ్ కేసు నమోదు చేసిన తర్వాత కేసు దర్యాప్తులో భాగంగా హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ మృతుని ఫోన్ నెంబర్ ను పరిశీలించి సాంకేతిక ఆధారాల ద్వారా షారుక్ ఖాన్ అను వ్యక్తిని విచారించగా సదరు షారుక్ ఖాన్ మరియు అతని స్నేహితులు అక్బర్ వలి, ఉమర్, ఆవేజ్ మరియు ఇంకా కొంతమంది కలిసి మృతుడు జఫ్రుల్లా ను ఏప్రిల్ 7 తేదీన కర్ణాటక రాష్ట్రం బళ్లారికి పిలిపించుకుని గ్రామ ఊరి బయట హోస్పేట రోడ్డులో మహదేవా డాబా సమీపంలో చెట్ల పొదలలోకి తీసుకుని వెళ్ళి పెప్పర్ స్ప్రే ని మృతుడు కళ్ళకి కొట్టి అతని చేతులు, కాళ్ళు కట్టివేసి కరెంట్ వైర్ తో గొంతు బిగించి చంపారని తెలిపారు. షారుఖ్ ఖాన్ ను ఏప్రిల్ 28వ తేదీన అరెస్టు చేసి 29 వ తేదీన రిమాండ్ కు పంపడం అయిందని తెలియజేశారు. ఆ తర్వాత మే 3వ తేదీన అక్బర్ వలి, ఉమర్, ఆవేజ్ లను దర్యాప్తు అధికారి అయిన ఆలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ రెడ్డి మరియు హోళగుంద సబ్ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ లు శనివారం హోళగుంద ఆలూరు ఆదోని రోడ్డులో జంక్షన్ వద్ద అరెస్ట్ చేయడమైనదనీ తెలిపారు.ఇంకా మిగిలిన వారిని కూడా త్వరలోనే అరెస్ట్ చేసి రిమాండు కు పంపుతాము అని పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య శ్రీ తెలిపారు.హత్యకు గల కారణాలను వెల్లడిస్తూ ఈ కేసులో ప్రధాన నిందితులు అయిన అక్బర్ వలి మరియు షారుక్ ఖాన్ లు మృతుడు జఫ్రుల్లా కు తుపాకి తెచ్చి ఇస్తామని అతని వద్ద షారుక్ రూ.20 వేలు మరియు అక్బర్ రూ.45 వేల రూపాయలు ఇప్పించుకుని తుపాకి ఇవ్వకుండా కాలయాపన చేయగా మృతుడు జఫ్రుల్లా షారుక్ మరియు అక్బర్ లను కొట్టి బెదిరించినాడని మృతుడు బ్రతికి ఉంటే వారికి ప్రాణ భయం ఉంటుందని,అదే విధంగా షారుక్ మరియు అక్బర్ లు మృతుడు జఫ్రుల్లా ఇంటికి వెళ్ళినప్పుడు అతని ఇంట్లో ఉన్న డబ్బులు చూసి ఆశపడి జఫ్రుల్లా ను చంపితే ఆ డబ్బు వారి సొంతం అవుతుందని అనుకుని జఫ్రుల్లా ను ఏప్రిల్ 7 వ తేదీన చంపడం జరిగిందని తెలిపారు.



## పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**– ఆరుగురు అరెస్ట్**



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)స్టాఫ్ రిపోర్టర్.** కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు స్పెషల్ టీం పోలీసులు కాకినాడ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏటిమొగ, బోట్ యార్డ్ ప్రాంతంలో మెరుపు దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 40,060/- నగదు, 07 సెల్ ఫోన్లు మరియు 03 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో ఏ.పి. గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన్నారు..

## మహిళలకు శక్తి యాప్ వజ్రాయుధం వంటిది

**పొందూరు ఎస్. ఐ సత్యన్నారాయణ ,ఆమదాలవలస సర్కిల్ శక్తి టీమ్ 2 ఇంచార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ**




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** మహిళలకు శక్తియాప్ వజ్రాయుధం వంటిదని పొందూరు ఎస్. ఐ సత్యన్నారాయణ ,ఆమదాలవలస సర్కిల్ శక్తి టీమ్ 2 ఇంచార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ అన్నారు. పొందూరు మండలం , బురిడి కంచరం,ఎరుకులపేట, లోలుగు గ్రామాలలో పొందూరు యస్.ఐ సత్యన్నారాయణ తో కలసి తమ్మినేని అమ్మాజీ, వుమెన్ పీసీ ధనలక్ష్మి లు గ్రామ ఉపాధిహామీ కార్మికులు సుమారు100 మంది కి, లోలుగు గ్రామ మహిళలకు సుమారు 50 మందికి, ఎరుకలవానిపేట గ్రామస్థులు సుమారు 120 మందికి శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన శక్తి యాప్ ఏవిధంగా డౌన్లోడ్ చేసుకోవడం గురించి, మహిళలకు పిల్లలకు ఈ యాప్ ఏవిధంగా ఉపయోగ పడుతుంది, మహిళలకు పిల్లలకు మాన,ప్రాణ,ధన నష్టం జరగకుండా కాపాడటం లో శక్తి యాప్ ఉపయోగం దాని అవశ్యకత గురించి వివరించారు. అలాగే సైబర్ సెక్యూరిటీ నెంబర్ 1930 , చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్ నిర్మూలన, పిల్లలపై లైంగిక దాడులు నివారణలో 1098 హెల్ప్ లైన్ నెంబర్ పాత్ర , పోలీస్ ఎమర్జెన్స్ కాంటాక్ట్స్ 100,112 ల గురించి, వుమెన్ ట్రాఫికింగ్ సందర్భం లో 1091 హెల్ప్ లైన్ ను,వరకట్న వేధింపుల సమయం లో 1097, వుమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181, ఫైర్ సర్వీస్ నెంబర్101, రోడ్డు ఆక్సిడెంట్ సందర్భం లో 1073,మొదలగు హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి మహిళలకు,గ్రామస్థులకు అవగాహన కల్పించారు.యువత ప్రయాణ సమయంలో తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని ప్రాణాలకే ముప్పు అని తెలిపారు .ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

## జర్నలిస్టులపై కాకినాడ ఆర్డీవో మల్లిబాబు అనుచిత వ్యాఖ్యలు



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చందుర్తిలో అక్రమ చెరువుల తవ్వకాల పరిశీలనకు వచ్చిన ఆర్డీవో మల్లిబాబు విచక్షణ కోల్పోయి ప్రవర్తించారు. జర్నలిస్టులపై దాడికి ఉసిగొల్పు: జర్నలిస్టులకు నాలుగు తగిలించండి" అంటూ బహిరంగంగా ప్రజలను రెచ్చగొట్టిన ఆర్ డి ఓ తప్పుడు వార్తలు రాస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారే, భౌతిక దాడులకు పురికొల్పడంపై సర్వత్రా విమర్శలు. ఫోర్త్ ఎస్టేట్‌పై దాడికి పిలుపునివ్వడం ద్వారా వ్యవస్థలను అవమానపరిచిన రెవెన్యూ డివిజనల్ అధికారి. అధికారులే ప్రజలను రెచ్చగొడితే క్షేత్రస్థాయిలో శాంతిభద్రతలు ఎలా కాపాడతారని జర్నలిస్టు సంఘాల ప్రశ్న. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను కించపరిచి, హింసను ప్రేరేపించిన ఆర్ డి ఓ. పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్.

## తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సూయశ్ కుమార్



**గుంతకల్లు మే 2 (ప్రజా జ్యోతి):** ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సూయశ్ కుమార్ తహసిల్దార్ ఎస్. రమాదేవి ఆధ్వర్యంలో శనివారం గుంతకల్ తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించా రు. పట్టణంలోనే అడిగెడుతు న్న అసిస్టెంట్ కలెక్టర్ ను తహసిల్దార్ రమాదేవి కసాపురం నీటి కంటి ఆంజనేయ స్వామి దర్శనం గావించారు. అనంతరం స్థానిక కార్యాలయంలో ని ఉద్యోగులను పరిచయం చేపించి కార్యాలయ సిబ్బంది వివరాలు తెలిపారు. ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ స్థానిక మండల భౌగోళిక సరిహద్దులను అడిగి తెలుసుకున్నారు. విద్యా, వైద్య, నీటి పరివాహక ప్రాంతాలు తదితర అంశాలపై ఆయన ఎన్నో ప్రశ్నలను తహసిల్దార్ రమాదేవి ని అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రత వివరాలపై ఆయన అడిగి తెలుసుకుని బైండ్ ఓవర్ కేసులపై కూడా వారు నిర్ణయించి పనిష్మెంట్ ధరలను అడిగి తెలుసుకు న్నారు. నీటి పరివాహక ప్రాంతాలు, ఆయుకట్టు వివరాలు, తద్వారా వచ్చే పనుల గురించి ఆయన చదివినంగా తెలుసుకు న్నారు. అంతేకాకుండా వంటి వన్ బి, అడంగల్, సంబంధిం చిన వివరాలు భూ యాజమా న్యాలు ప్రభుత్వ భూమి రికార్డులు తదితర అంశాలపై తహసిల్దార్ ను అడిగి పూర్తిగా తెలుసుకున్నట్లు తెలిపారు. కర్నూలు జిల్లా అయిన అనంతపురంలో ప్రధాన పంటలను అడగగా రీ సర్వే డిటి రాజేష్ ఎఫ్ఎంబి రికార్డులతో పాటు ఖరీఫ్, రబీ సీజన్లలో అనంతపురంలో సాగు చేస్తున్నటువంటి పంటలను పూర్తిగా వివరించారు. పట్టాదారు పాసుబుక్కులు, 1బి, అడంగాళ్, పహాని అంశాలపై క్షుణ్ణంగా అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్శన కార్యక్రమంలో ఈ డి టి కేశవరెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ నారాయణ, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోవిడ్ ప్రభావిత పిల్లలకు కలెక్టర్ అండ... విద్యాభ్యాసానికి ప్రోత్సాహం

**పీఎం కేర్ పథకంతో భరోసా -- అవసరాలపై వెంటనే స్పందన, సామగ్రి పంపిణీ**



**బాపట్ల మే 02 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కోవిడ్ మహమ్మారి ప్రభావంతో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వం పీఎం కేర్ పథకం ద్వారా అండగా నిలుస్తోందని బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వాసుదేవ్ వినోద్ కుమార్ వాసుదేవా తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పీఎం కేర్ పిల్లలతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పిల్లలతో ఆత్మీయంగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలి... ప్రభుత్వం మీ వెంటే ఉంటుంది అని ప్రోత్సహించారు. చదువుకు అవసరమైన సదుపాయాలపై అడగగా, కాలేజ్ బ్యాగులు, ట్రాలీ బ్యాగులు, స్టడీ టేబుల్, కుర్చీలు కావాలని పిల్లలు కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్, అవసరమైన వస్తువులను అదే రోజు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు 4 కాలేజ్ బ్యాగులు, 4 ట్రాలీ బ్యాగులు, స్టడీ టేబుల్స్, కుర్చీలు పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది. ఇంకా, భవిష్యత్తులో చదువుల్లో ఫస్ట్ క్లాస్ సాధిస్తే ల్యాప్‌టాప్‌లను కూడా అందజేస్తామని కలెక్టర్ హామీ ఇవ్వడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఈ కార్యక్రమం, వారి భవిష్యత్తుపై ఆశలు నింపింది.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారి డి. రాధా మాధవి, జిల్లా బాలల సంరక్షణ అధికారి పి. పురుషోత్తమరావు, జి. కృష్ణ, పిల్లల సంరక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## గోవా తరహాలో సూర్యలంక బీచ్ అభివృద్ధి వేగం



**ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ -- కలెక్టర్ డా. వినోద్ కుమార్ – – ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు పరిశీలన**

**బాపట్ల మే 02 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పర్యాటక రంగానికి కొత్త ఊపు తీసుకురావాలన్న లక్ష్యంతో సూర్యలంక బీచ్‌ను గోవా తరహాలో తీర్చిదిద్దేందుకు చర్యలు వేగవంతం అవుతున్నాయని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవా, బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజుతో కలిసి అభివృద్ధి పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన అధికారులు, పురుషులు--మహిళల కోసం వేర్వేరు స్నానగదులు, ఫుడ్ కోర్టులు, విస్తృత పార్కింగ్ స్థలాలు, తుఫాను రక్షణ భవనంలో ప్రథమ చికిత్స కేంద్రం, లాకర్ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. సముద్ర భద్రత కోసం వాచ్ టవర్లు ఏర్పాటు చేసి, నిర్దేశిత పరిమితిని దాటే వారిని గమనించి రక్షణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం స్వదేశీ దర్శన్ 2.0 పథకం కింద రూ.97.52 కోట్ల నిధులు మంజూరు చేసిందని వెల్లడించారు. ఆ నిధులతో సూర్యలంక బీచ్‌ను ఆధునిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తూ, జోన్‌లుగా విభజించి గోవా మోడల్‌లో రూపుదిద్దుతున్నామని చెప్పారు. పర్యాటకుల కోసం ఈటీవీ బైకులు, జెట్ స్కీలు వంటి అడ్వెంచర్ స్పోర్ట్స్‌ను ప్రవేశపెడుతున్నామని, పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తోందని, సూర్యలంక అభివృద్ధితో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో రిసార్టు, పర్యాటక సదుపాయాలు పెరగడంతో ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. విజయమ్మ, మెప్మా పీడీ ఆనంద్ పాల్, పంచాయతీరాజ్ ఎస్సీ రాజన్ బాబు, ఆర్డీవో గ్లోరియా, డీఎల్‌డీఈఓ పద్మావతి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఏపీ టూరిజం ప్రతినిధి టి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విలీన మండలాల విద్యార్థినికి జిల్లా ఫస్ట్ ర్యాంక్

## ప్రభుత్వ పాఠశాలల సత్తా చాటిన పెనుబల్లి లాస్య ప్రియ మాధురి

## ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నుండి జిల్లా టాపర్

## కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం... విలీన ప్రాంత విద్యా విజయానికి నిదర్శనం

## విలీన మండలాల్లో వెల్లువిరిసిన విద్యా కుసుమాలు

**కూనవరం, మే 2 (ప్రజా జ్యోతి):** నిన్న వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలు విలీన మండలాల విద్యా ప్రగతికి అద్దం పట్టాయి. ఎన్నో వెనుకబడిన పరిస్థితులు, సౌకర్యాల కొరత, గిరిజన ప్రాంతాల ప్రత్యేక సమస్యలను అధిగమిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ , ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచడం విశేషం. ఈ ఫలితాలు విలీన ప్రాంతాల్లో విద్యా విప్లవానికి నాంది పలుకుతున్నాయని విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు. ఈ క్రమంలో కూనవరం మండలంలోని కొతులగుట్ట,ఏ పీ టి డబ్ల్యూ ఆర్ జె సి చెందిన విద్యార్థిని పెనుబల్లి లాస్య ప్రియ మాధురి, పదవ తరగతి పరీక్షల్లో 561 మార్కులు సాధించి ట్రైబల్ వెల్ఫేర్ విద్యాసంస్థల విభాగంలో జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించడం మండలానికే కాక విలీన ప్రాంతాలకే గర్వకారణమైంది. ఆమె స్వగ్రామం వి.ఆర్.పురం మండలం ధర్మతాళ్లగూడెం కావడం మరింత విశిష్టతను సంతరించుకుంది. అడవుల నడుమ, పరిమిత వనరుల మధ్య విద్యనభ్యసించే గిరిజన విద్యార్థులు కూడా అవకాశమిస్తే అద్భుతాలు సృష్టించగలరని లాస్య ప్రియ మాధురి నిరూపించింది. ఈ విజయంతో ప్రభుత్వ విద్యాసంస్థల్లో బోధన నాణ్యతపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడింది. ప్రైవేట్ విద్యాసంస్థలకే పరిమితమని భావించిన ఉత్తమ ఫలితాలను ప్రభుత్వ గురుకులాలు సైతం సాధించగలవని ఈ ఫలితం స్పష్టం చేసింది. విద్యార్థిని సాధించిన అసాధారణ విజయాన్ని గుర్తించిన పోలవరం



జిల్లా కలెక్టర్ లాస్య ప్రియ మాధురిని, ఆమె తల్లిదండ్రులను, కళాశాల ప్రిన్సిపాల్‌ను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదిస్తూ కలెక్టర్ ఆమెకు ప్రోత్సాహకరమైన సూచనలు చేశారు. విలీన మండలాల నుండి ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులు వెలుగులోకి రావడం ప్రభుత్వ విద్యా వ్యవస్థకు నూతన ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. సరైన మార్గదర్శకత్వం, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం ఉంటే గ్రామీణ గిరిజన ప్రాంతాల విద్యార్థులు కూడా జిల్లా స్థాయిలోనే కాదు రాష్ట్ర స్థాయిలోనూ సత్తా చాటగలరని ఈ ఫలితాలు మరోసారి రుజువు చేశాయి.

# కసాపురం గ్రామంలో పడకేసిన పారిశుధ్యం

**ఎంపీడీవో కి కనిపించని కసాపుర గ్రామం**

**గుంతకల్లు మే 2 (ప్రజా జ్యోతి) :** మండల అభివృద్ధి అధికారి దాస్ ప్రతినిత్యం గ్రామాలలో పర్యటన చేస్తున్నారు. ఏ ఏ గ్రామానికి వెళ్ళుతారో ఆ కార్యాలయ సిబ్బందికి కూడా తెలియదు. ఆయన పర్యటించిన గ్రామాలలో ఏ మార్పు అయినా ఏమైనా కనిపించిందో, లేదో ఆయనకి తెలియాలి. కానీ ఆయన పర్యటనలతో ఏమాత్రం ఫలితం లేకపోవడం అనేది స్పష్టం అవుతుంది. సచివాలయ సిబ్బంది సమయానికి ఏ గ్రామంలోన రావడం లేదు. ఎవరైనా ప్రశ్నిస్తే సర్వేలో ఉన్నామంటూ సమాధానం. కనీసం ఈయన గ్రామ పర్యటనలో ఏమి చూశారో ఏమి మార్చారో కనీసం ప్రెస్ కూడా చెప్పడం లేదు. అంటే ప్రస్తుత సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. ఆయా గ్రామాల్లో పర్యటించిన రిపోర్టును ఉన్నదా అధికారులకు పంపించి అక్కడినుంచి ఏం చర్యలు తీసుకున్నారో అటువంటి ఫలితాలు కూడా లేవు. ఎందుకు పర్యటనలు చేస్తున్నారో కనీసం గ్రామ ప్రజలకు అయినా తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పలానా సమయంలో సంబంధిత అధికారి వస్తున్నారంటే ఆ గ్రామ ప్రజలైన వారి సమస్యలను చెప్పుకునేటువంటి అవకాశం ఉంటుంది. ఆకస్మిక తనిఖీలతో ఇతను సాధించింది ఏమిటో గ్రామ ప్రజలకు ఇతర అధికారులకు ఏమాత్రం తెలియడం లేదు. ఆకస్మిక తనిఖీలతో ఇతను సాధించినది ఏమిటి. ఇవన్నీ వివరాలను పక్కన పెడితే ఇతడి కార్యాలయానికి కూత వేటిలో దూరమున కసాపురం గ్రామంలో పారిశుధ్యం తీవ్రంగా అస్తవ్యస్తంగా మారింది.





రోడ్లపై మురికి నీరు ప్రవహించడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ కసాపురం గ్రామాన్ని ఇతను సందర్శించినది ఎందుకో?! గత మూడు నెలల క్రితం 50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన మురికి కాలువల నిర్మాణం కూడా వృధా అయిపోయింది. ప్రత్యేక అధికారి అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం గ్రామ ప్రజల అగుచాట్లు చెప్పడానికి సాధ్యం కాదు. ఎన్నో గ్రామాలను పరిశీలించిన ఎంపీడీవో కసాపురం ఎందుకు పరిశీలించడం లేదు. ప్రతిరోజు గ్రామాలను సందర్శించే ఎంపీడీవో ఆయా గ్రామాల్లో సమస్యలను ఏమి చూశారు.వాటికి పరిష్కారం ఏమీ వెతికారు! తప్పుడు చెక్కులతో నిధులను డ్రా చేసినటువంటి వారికి కూడా ఎటువంటి నిఘా లేని అధికారి ప్రజా సమస్యల కోసం పర్యటిస్తున్నారా? పొద్దుపోక తిరుగుతున్నారా అనేటువంటి ప్రశ్నలు ప్రజలలో తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా కార్యాలం పక్కన ఉన్నటువంటి గ్రామ సమస్యను పరిష్కరిస్తారా లేదా అన్న విషయాన్ని వేచి చూడాల్సి ఉంది.

# అక్షరాలా నిప్పుల కొలిమి

ప్రతియేటా ఇంచుమించు మే నెల మొదటి వారానికిగానీ ఉగ్రరూపం దాల్చని మార్తాండుడు ఈసారి ఫిబ్రవరి నెలాఖరునాటికే చెలరేగడం మొదలెట్టాడు. ముందే రావటం, దీర్ఘకాలం తిష్టవేయటం కొన్నాళ్లుగా కనబడుతున్నా ఈ స్థాయిలో ఎండలు మండిపోవటం ఇదే తొలిసారి. మన దేశంలో రుతువులు గతి తప్పి చాన్నాళ్లయింది. గతంలో పొద్దుటిపూట ఒక రకం, రాత్రికి మరో రకం వాతావరణం దర్శనమిచ్చేవి. ఎంత ఎండాకాలమైనా రాత్రికి ఎటునుంచో వచ్చి చల్లని గాలులు తాకేవి. సేదతీర్చేవి. ఇప్పుడు రాత్రింబగళు తేడా లేదు. వేడిగాలుల వెనకే హఠాత్తుగా వాతావరణం మారి, జల్లులు మొదలై వడగళ్లు పడటం రివాజుగా మారింది. అటు తర్వాత కాసేపటికే ఉక్కబోత మొదలవుతోంది. ప్రకృతికి సంబంధించినంతవరకూ ఉత్తర దక్షిణాలన్న తేడా... మధ్య, పశ్చిమ భారత్‌లన్న వ్యత్యాసం లేదు. వాతావరణ శాస్త్రజ్ఞులు చెబుతున్నదాన్నిబట్టి ప్రస్తుతం 23 రాష్ట్రాలకు వడగాడ్పుల తాకిడి ఉంది. అందులో డజనుకుపైగా తీవ్ర వడగాడ్పులను చవిచూస్తున్నాయి. వందలాది నగరాలు భరించలేనంత ఉక్కబోతతో విలవిల్లాడుతున్నాయి. అయితే దక్షిణ ద్వీపకల్ప ప్రాంతం, ఈశాన్య రాష్ట్రాలూ ఇప్పటికైతే ఈ సమస్యకు దూరంగా ఉంటున్నాయి. కానీ పర్యావరణంలో వస్తున్న మార్పుల పర్యవసానంగా భవిష్యత్తులో ఇవి సైతం భానుడి ప్రతాపాన్ని చవిచూడకతప్పదని వాతావరణ శాస్త్రవేత్తలు జోస్యం చెబుతున్నారు. సాధారణ ఉష్ణోగ్రతలకన్నా కనీసం 5 డిగ్రీల సెల్సియస్ ఎక్కువుంటే, అది వరసగా రెండ్రోజులు కొనసాగితే వడగాడ్పులు వీస్తున్నట్టు లెక్కేస్తారు. అది 7 డిగ్రీల సెల్సియస్‌కి మించి పెరిగితే తీవ్ర వడగాడ్పులుగా పరిగణిస్తారు. ఒక ప్రాంతం మైదానమా, కొండలతో ఉందా అనే అంశాన్ని కూడా ఈ విషయంలో పరిగణనలోకి తీసుకుంటారు. బొంబాయి ఐఐటీ ఇటీవల చేసిన అధ్యయనంలో గంగా--సింధు మైదానం (ఉత్తర భారతం)లో వేడిగాలులకు స్థానిక నేలలు, ఇతర వాతావరణ పరిస్థితులు కారణమని తేల్చింది. వెలుపలినుంచి వచ్చే వేడిగాలులే ఇందుకు దోహదపడుతున్నాయన్న అభిప్రాయాన్ని తోసిపుచ్చింది. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువుల సాంద్రత పెరగడంతో వేడిగాలులు భూ ఉపరితలానికి దగ్గరగా ఉండిపోతున్నాయి. నగరాల్లోని కాంక్రీట్ కట్టడాలు, తారురోడ్లు పగలంతా తీవ్ర ఉష్ణోగ్రతను స్వీకరించి, రాత్రికి సైతం సెగలు



కక్కుతూనేవుంటున్నాయి. అందుకే ఇంతచేటు తీవ్రత! వరదలు, తుపానులు, భూకంపాల్లాగే వడగాడ్పులు కూడా ప్రకృతి వైపరీత్యమే. కానీ ప్రభుత్వాలు ఒప్పుకోవు. వడగాడ్పులవల్ల ఏటా వందలాది మరణాలు సంభవిస్తున్నా, ఆ విధంగా లెక్కేయటానికి తగిన విధానం రూపొందలేదు. సాధారణంగా శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల ఫారన్‌హీట్ లేదా అంతకన్నా ఎక్కువకు చేరి, శరీరంలో చెమట పట్టడం ఆగిపోయి చర్మం పొడిబారి ఎర్రగా మారితే, స్పృహ కోల్పోవటం లేదా మతిస్థిమితం తప్పడం, మూర్ఛరావడం వంటివి కనబడితే వడగాడ్పు మరణమని చెబుతారు. వీటికితోడు బాధితుడున్న ప్రాంతంలో వడగాలుల హెచ్చరిక ఉందా, అతను మరణించటానికి ముందు ఎండలో పనిచేశాడా లేదా అనేవి కూడా చూస్తారు. ఆ తర్వాతే వడగాడ్పు మరణంగా నిర్ధారిస్తారు. గుండెజబ్బు వగైరాలున్నా, వృద్ధాప్యంలో ఉన్నా ఆ జాబితాలో లెక్కేయరు. ఈ విషయంలో ప్రభుత్వాల వైఖరి మారాలి. వేసవిలో మరణాల రేటు గత కొన్నేళ్లలో ఎలావుందో చూసే విధానాన్ని అంతర్జాతీయంగా అనుసరిస్తున్నప్పుడు మనం మాత్రం ఎందుకు ఆ కొలమానాన్ని తీసుకోవటం లేదు? పదహారో ఆర్థిక సంఘం నిరుడు ఇచ్చిన నివేదికలో వడగాడ్పుల్ని, పిడుగుపాటుల్ని కూడా ప్రకృతి విపత్తులుగా పరిగణించాలని కోరింది. చాలా రాష్ట్రాలు ఎన్నో ఏళ్లుగా ఈ విషయంలో డిమాండ్ చేస్తున్నాయి. అలా లెక్కేస్తే అందుకు సంబంధించిన నిధుల్ని సహాయ కార్యక్రమాల కోసం వ్యయం చేయటానికి, బాధితులకు తక్షణ సాయం అందించటానికి వీలవుతుంది. వడగాడ్పులున్న ప్రాంతాల్లో భవన నిర్మాణం, సాగుపనుల సమయాలను మార్చటానికి, విద్యాసంస్థలు, కార్యాలయాల పనివేళల్ని సవరించటానికి వీలవుతుంది. అందుకే ప్రభుత్వాలు తక్షణం కదలాలి. అవసరమైన కార్యాచరణ రూపొందించాలి. జనం ప్రాణాలు కాపాడాలి.

**మాజీ మంత్రి కాకాణికి .... జాతర మహోత్సవ ఆహ్వానం.**

**ముత్తుకూరు , మే 2( ప్రజా జ్యోతి)** కృష్ణపట్నం గ్రామంలో ఈనెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరగనున్న గ్రామ దేవత మొలక పోలేరమ్మ జాతర మహోత్సవానికి విచ్చేయాలంటూ రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి గ్రామస్తులతో పాటు కమిటీ



సభ్యులు సంయుక్తంగా ఆహ్వానం పలికారు. శనివారం సాయంత్రం మాజీ మంత్రిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేసినారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు తప్పనిసరిగా అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొంటామని మాజీమంత్రి తెలియజేశారు.

**ప్రజాదర్బార్ లో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తా**

**బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి**

బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మే 2 (ప్రజా జ్యోతి) శనివారం బద్వేల్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన వినతులను ఆయన స్వయంగా స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి



సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజల సమస్యలపై అలసత్వం ప్రదర్శించకుండా తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అందుకే ఇలాంటి ప్రజాదర్బార్ కార్యక్రమాలను ప్రారంభించామని రితీష్ రెడ్డి గారు పేర్కొన్నారు. ప్రజాదర్బార్ లో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

**పెద్ద సరియాపల్లి బీటీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.**

తేది. 02/05/2026.

ప్రజాజ్యోతి రిపోర్టర్:-యం. నరేష్. పాతపట్నం ఈ ఎన్ఆర్ఈఎస్నిధుల అంచనా విలువ 71.00 లక్షల రూపాయలతో పూర్తి చేసిన బీటీ రోడ్ ను ప్రజలకు అంకితం చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్. సరియాపల్లి గ్రామ ప్రజల దశాబ్దాల కళ నెరవేర్చిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం మండలం పరిధిలో తెంబూరు బొంతు రోడ్ నుండి పెద్ద సరియాపల్లి గ్రామానికి రూ.71.00 లక్షలు వీ+చీ=జు+ూ నిధులతో నిర్మించిన బీటీ రోడ్డును శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొన్ని దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న రహదారి సమస్యకు నేటితో శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. ఎన్నో దశాబ్దాలుగా రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న సరియాపల్లి గ్రామ ప్రజలకు ఈ బీటీ రోడ్డు ఒక వరంగా మారిందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని, ఈ రోడ్డు నిర్మాణం వల్ల సరియాపల్లి గ్రామ ప్రజలకు , విద్యార్థులకు రాకపోకలు సులభతరం అవుతాయని, పేర్కొన్నారు.ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ వంటి పథకాల ద్వారా విస్తృతంగా నిధులు కేటాయిస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తోందని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు,అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రోగులకు సకాలంలో రక్తం అందించిన రెడ్ డ్రాప్

**గుంతకల్లు మే 2 (ప్రజా జ్యోతి):** శనివారం గుంతకల్లు ప్రభుత్వ హాస్పిటల్ నందు రక్త నిల్వలు లేనందున తలసేమియా, గర్భిణీ స్త్రీల, మరియు కిడ్నీ రోగులు నుండి రెడ్ డ్రాప్ రెహమాన్ ని సంప్రదించగా వెంటనే స్పందించిన రెడ్ డ్రాప్ రెహమాన్ తనకు తెలిసిన రక్త దాతలతో 5 మంది రక్తదానం చేయించారు. రక్తదానం చేసిన వారు బాలాజీ ఓ. పాజిటివ్, రవి కుమార్ ఏ బి పాజిటివ్, పాండురంగ ఏ పాజిటివ్, హరి బి పాజిటివ్,టంగుటూరి రోషన్ బి.పాజిటివ్. సకాలం లో ఫోన్ చేయగానే ప్రభుత్వ ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్త దానం చేసి మానవత్వం చాటుకున్నా రక్త దాతలకు రెడ్ డ్రాప్ సంస్థ అభినందనలు తెలియజేశారు.



# ప్రభుత్వం అందించే ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించటమే

**"ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ :** ఖానాపూర్ పట్టణంలోని జేకే ఫంక్షన్ హాల్ వేదికగా "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, తెలంగాణ గీతాలాపనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించటమే "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామీణ పట్టణ ప్రాంతాలలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, విద్య, వైద్యం, అరైవ్ అలైవ్ వారోత్సవాల కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించమని అన్నారు. వచ్చేవారం రైతు వారోత్సవాలు, తదితర కార్యక్రమాలు ప్రణాళిక అనుగుణంగా నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందని, త్వరలోనే ఇందిరమ్మ జీవిత బీమా, ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్, తదితర మరిన్ని నూతన పథకాల అమలుకు శ్రీకారం చుట్టబోతుందని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో, డివిజన్ స్థాయిలలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.



దరఖాస్తుల పరిష్కారానికి నిర్దిష్ట గడువు ఉంటుందని చెప్పారు. ఇటీవల వెల్లడైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే ఉత్తమ స్థానంలో నిలిచిందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది. ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఖానాపూర్ శాసనసభ్యులు వెద్మ బొజ్జు పటేల్ అన్నారు. ప్రభుత్వం ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అనే 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమాన్ని అమలుపరుస్తుందని వివరించారు. ప్రభుత్వము అమలు పరుస్తున్న పథకాల వల్ల ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎంతో లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గానికి 6 వేల 155 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. 53 వేల కుటుంబాలకు 200 యూనిట్ల సబ్సిడీ విద్యుత్ అందుతుందని వివరించారు. కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర ఎన్నో పథకాల ద్వారా పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు మొదలుకొని యూనివర్సిటీల వరకు విద్యాభివృద్ధికి చొరవ చూపుతోందని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అధికారుల తోడ్పాటు అవసరం అన్నారు. ఇటీవలి వివిధ ప్రమాదాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ విద్యాసంస్థలకు చెందిన పలువురు విద్యార్థులను ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారులు అభినందించారు. శాలువాలతో సన్మానించారు. మహిళా సంఘాలకు మంజూరైన పలు చెక్కులను పంపిణీ చేశారు. దివ్యాంగులకు మంజూరైన 95 వేల రూపాయల విలువగల స్కూటీలు, ల్యాప్ టాప్ లు పూర్తి సబ్సిడీతో అందించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పడిగెల భూషణ్, లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం

**హుస్నాబాద్ :** ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ జూమ్ సమావేశంలో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడిలు, ఆర్ఎంలు, వివిధ విభాగాల హెచ్ఓడి,డీఎంలు. తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతల జరిగిన సమావేశంలో కార్మిక సంఘాలు లేవనెత్తిన అంశాలపై అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశా నిర్దేశం చేసారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులు కిందిస్థాయి సిబ్బంది, ప్రయాణీకులకు సంధించి సానుకూలంగా ఉండాలి. ప్రతి డివిజన్ స్థాయి అధికారులను కోరుతున్న సిబ్బందితో వేధింపులు లేకుండా ప్రేమతో సానుకూల దృక్పథంతో పనులు చేయించాలి. ఆర్టీసీ అధికారులు కింది స్థాయి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందిని పట్ల దురుసుగా కాకుండా ఫ్రెండ్లీ గా స్నేహపూర్వకంగా పనులు చేయించుకోవాలి. డిపో మేనేజర్లు, ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికు లతో సత్సంబంధాలు కలిగి ఉండాలి. మే 17 లోపల మీ మీ డిపోలో, బస్ స్టేషన్లలో కార్మికులకు మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలి. టాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం, ప్లాంటేషన్, పరిశుభ్రత పాటించాలి. 2023 డిసెంబర్ 9 నుండి ఆర్టీసీలో మహాలక్ష్మి పథకం తీసుకు వచ్చాం. ఖమ్మం,మెదక్,రంగారెడ్డి, నారాయణఖేడ్, బాన్సువా డ, ఇల్లందు లాంటి కొన్ని డిపోలు నష్టాల్లో ఎందుకు నడుస్తున్నా యో ఆర్ఎంలు, డిపో మేనేజర్ లు సమీక్షించుకోవాలి. టిక్కెట్ కు సంబంధించి ఏదైనా ఇబ్బందులు జరిగితే చర్యలు తీసుకోండి, సిబ్బంది గొడవలు పెట్టుకోవడం సరికాదు.



సంస్థలో ఇంటర్నల్ ఎటాక్ అనేది ప్రమాదకరమైన విషయం. ప్రతి రెండవ మంగళవారం ఆర్టీసీ సిబ్బంది సమస్యలు వినడానికి అన్ని డిపోల్లో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలి డిపో మేనేజర్లు ఇతర సిబ్బంది అందుబాటులో ఉండాలి. ఆర్టీసీ డిపో మేనేజర్లు గ్రామ సర్పంచ్ నుండి మొదలు,ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో మంచి ప్రజా సంబంధాలు మెయింటేన్ చేయాలి. ఏదైనా సమస్య మీ స్థాయిలో పరిష్కారం కాక పోతే ఆర్టీసీ ఎండీ స్థాయిలో పరిష్కారం చేద్దాం. సిబ్బంది పట్ల సానుకూలంగా ఉండాలి. మంత్రి నుండి సిబ్బంది వరకు అందరం కలిసి పని చేద్దాం. పెండింగ్ షాప్ లు ఏవైనా ఉంటే జూన్ వరకు క్లియర్ కావాల్సిందే ఎక్కడెక్కడ పెండింగ్ లో ఉందో చూడండి. ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలలాలను సమస్యను పరిష్కరించండి. ఆర్టీసీ సమ్మెలో డిమాండ్ చేసిన కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తున్నాం, ఇంకా భవిష్యత్తులో మంచి ఫలితాలను సాధించే దిశగా ముందుకు వెళ్దామని అన్నారు.

## పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

**భద్రాద్రి :** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ముందుగా దుమ్ముగూడెం మండలం బండిరేవు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన, సమగ్ర విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదన్నారు. యంగ్ ఇండియా పథకం కింద నిర్మించనున్న ఈ రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు వసతి, పోషకాహారం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఆధునిక తరగతి గదులు, సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయం, క్రీడా మైదానాలు, హాస్టల్ వసతులతో ఈ విద్యాసంస్థ నిర్మించబడుతుందని పేర్కొన్నారు. ఈ పాఠశాల నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చి వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప గ్రామం నుండి బురదమడుగు వరకు బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేయడం ద్వారా గ్రామాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడమే కాకుండా ప్రజల రాకపోకలకు సౌలభ్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ రహదారి పూర్తయిన తర్వాత చింతగుప్ప, బురదమడుగు గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు గణనీయమైన ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు. ములకపాడు గ్రామంలోని మినీ స్టేడియంలో



400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్‌తో కూడిన మినీ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. గ్రామీణ యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మినీ ఇండోర్ స్టేడియంలో కల్పించిన సదుపాయాలను జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టులో మంత్రి, కలెక్టర్ కలిసి షటిల్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు కూడా అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు గృహ సౌకర్యాలు కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుప రుస్తున్నామని, మొదటి విడత విజయవంతంగా పూర్తయిం దని, రెండో విడతను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడిం చారు. రైతుల సంక్షేమంపై మాట్లాడుతూ ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహిస్తూ వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామీణా భివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే దిశగా రహదారులు, విద్య, ఆరోగ్యం, క్రీడా రంగాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశల వారీగా అందిస్తూ సమగ్ర అభివృద్ధి సాధనలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## పదవతరగతి ఫలితాలలో మండల టాపర్ గా నిలిచిన ఫరీదా భానును సత్కరించిన ఎం ఈఓలు



**గుంతకల్లు మే 2 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థిని ఫరీదా భాను పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 583 మార్కులతో గుంతకల్లు ప్రభుత్వ పాఠశాలల్లో గుంతకల్లు మండల స్థాయి టాపర్ గా నిలిచినందుకు గాను మండల విద్యాశాఖ తరఫున శనివారం ఫరీదా భాను వారి ఇంటికి వెళ్లి విద్యార్థిని మరియు తల్లిని ఎంఈఓలు మస్తాన్ రావు, సుబ్బరాయుడు సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ పురుపాలక ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు, ఉపాధ్యాయులు రేవన సిద్దయ్య, విశ్వేశ్వర బాబు, రాఘవేంద్ర, సుధాకర్ పాల్గొన్నారు.

## దుబ్బాక ప్రజాపాలన కార్యక్రమంలో ఉద్రిక్తత

**దుబ్బాక :** శనివారం నాడు జరిగిన దుబ్బాక ప్రజాపాలన కార్యక్రమంలో ఉద్రిక్తత తలెత్తింది. కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నిలదీసారు. కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతుండగా అధికారులు మైకులు కట్ చేసారు. దీంతో ఆగ్రహంతో ఎమ్మెల్యే మైకులను నేలకేసి కొట్టివేసారు. వడ్ల కొనుగోలును వెంటనే ప్రారంభించాలని నేలపై కూర్చొని నిరసనకు దిగారు.

## స్నిఫర్ జాగిలం "సింధు" కోసం ఆధునిక కెన్నెల్‌శ్రీ ప్రారంభం.

**మహబూబ్నగర్ :** జిల్లా పోలీస్ శాఖలో స్నిఫర్ జాగిలం "సింధు" కోసం ప్రత్యేకంగా నిర్మించిన ఆధునిక కెన్నెల్ జిల్లా ఎస్పీ డి.జానకి, శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ రు మాట్లాడుతూ, నేర నియంత్రణలో స్నిఫర్ జాగిలాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా పేలుడు పదార్థాల గుర్తింపు, అనుమానాస్పద వస్తువుల పరిశీలన వంటి సందర్భాల్లో జాగిలాలు పోలీసులకు ఎంతో సహాయపడుతున్నాయని తెలిపారు. "సింధు" ఇప్పటికే శిక్షణ పొందిన నైపుణ్యంతో భద్రతా చర్యల్లో కీలక పాత్ర పోషించనుందని చెప్పారు. సింధు కోసం ఏర్పాటు చేసిన ఈ కెన్నెల్ ను ఆధునిక సదుపాయాలతో నిర్మించామని, ఇందులో శుభ్రత, సరైన గాలి ప్రవాహం, విశ్రాంతి కోసం అనుకూల వాతావరణం, తాగునీరు మరియు శిక్షణకు అవసరమైన వసతులు కల్పించినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి డాగ్ స్క్వాడ్ (జాగిలాల దళం)ను అభివృద్ధి చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని శిక్షణ పొందిన జాగిలాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఔః రత్నం, ఒఖీ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఖీఎ లు కృష్ణయ్య, పోలీస్ అధికారులు, జాగిలాల దళం సిబ్బంది పాల్గొన్నారు.

## "సే నో టు డ్రగ్స్" ర్యాలీ

**హనుమకొండ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా "సే నో టు డ్రగ్స్ " అంశంపై శనివారం ఉదయం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ హనుమకొండ అదాలత్ సర్కిల్ నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు సాగింది. ఈ ర్యాలీ ను వరంగల్ సిటీ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ ఛాహాత్ బాజ్పాయ్ జెండా ఊపి ప్రారంభించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలని సూచించారు. ఈ సందర్భంగా మానవహారం నిర్వహించి, అందరితో ప్రతిజ్ఞ చేయించారు. డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డిడబ్ల్యుఓ విశ్వజ పోలీస్, ఎక్సైజ్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఈగల్ టీం, ఆశా వర్కర్లు, శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రంగారెడ్డి బీఆర్ఎస్ నేతలతో కేటీఆర్ భేటీ

**హైదరాబాద్ :** నంది నగర్ నివాసంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో పార్టీ బలోపేతం, రానున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, కమిటీల నిర్మాణం వంటి అంశాలపై చర్చ జరిగింది. తోపాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చ జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో (పంచాయతీ, మున్సిపల్) మంచి విజయాలు నమోదు చేసిన పార్టీ నేతలకు అయన అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు సమాయత్తం కావాలన్న కేటీఆర్ సూచించారు.

## ఇవానా జువెల్స్ ప్రారంభం

**హైదరాబాద్ :** బంగారం వజ్రాభరణాల కలెక్షన్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని విక్కీ ఫ్లో చైర్ పర్సన్ శ్రీధర్ రెడ్డి అన్నారు హైదరాబాద్ సోమాజిగూడ రాజ్ భవన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇవానా జువెల్స్ షోరూమ్ ను నిర్వహణకులతో కలిసి ఆమె లాంచ్ చేశారు. ల్యాబ్-గ్రోన్ డైమండ్ జువెలరీకి ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందని హైదరాబాదులో కొత్తగా మరో షో రూమ్ లో అందుబాటులోకి తీసుకురావడం అభినంద నీయమన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని ఇతర ప్రధాన నగరాల్లో ఔట్లెట్లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. సూరత్కు చెందిన ప్రపంచ స్థాయి తయారీ నైపుణ్యమే పునాదిగా ఇవానా జువెల్స్ వారసత్వ హస్తకళకు, ఆధునిక సాంకేతికతకు మధ్య ఉన్న అంతరాన్ని విజయవంతంగా భర్తీ చేస్తుందని ఇవానా జువెల్స్ వ్యవస్థాపక సభ్యుడు యోగిత్ జిందాల్ పేర్కొన్నారు.

## నీట్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు.

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.**

**హనుమకొండ :** మెడికల్ విద్యకు సంబంధించి రేపు జరిగే నీట్ ప్రవేశ సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్)అమలు చేయనున్నట్లు తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 11 పరీక్ష కేంద్రాల్లో( హన్మకొండ 04,వరంగల్ 02, కాజీపేట 3,జనగామ 2 వున్నాయి ) రేపు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 03-05-26 ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు మూసివేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం పోరాటం ఆగదు

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం పోస్టు కార్డు ఉద్యమానికి శ్రీకారం

## భారత రాష్ట్రపతికి పోస్ట్ కార్డులు పంపిన దళిత నేతలు, దళిత క్రైస్తవులు

**మే 02 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి )** దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించే వరకు తమ పోరాటం ఆగదని, కలిసి వచ్చే వ్యక్తులతోనూ శక్తులతోనూ నిరంతర ఉద్యమం కొనసాగిస్తామని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా అధ్యక్షులు యస్.దేవసహాయం, డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగలు పేర్కొన్నారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలో ఎస్సీ కాలనీ ఎం.బి.చర్చి దగ్గర దళిత, క్రైస్తవుల ఆధ్వర్యంలో వివిధ దళిత, క్రైస్తవ, విద్యార్థి, యువజన ప్రజా సంఘాల నేతలతో కలిసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, దళితుల మత స్వాతంత్ర్య హక్కును హరించి వేస్తున్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పును విచారణకు రాజ్యాంగ బెంచ్ కు పంపాలని మూడు డిమాండ్లను కనపరిచి గౌరవనీయులైన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారికి పోస్ట్ కార్డులు పంపించారు. రాష్ట్ర వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమానికి ప్రథమంగా ఎమ్మిగనూరు నుండి శ్రీకారం చుట్టామన్నారు. 2026 మార్చి 24న క్రైస్తవ మతంలోకి మారిన దళితులకు రిజర్వేషన్లు వర్తించవని, ఎస్సీ హోదా కోల్పోతారని తీర్పునివ్వడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. భారతదేశంలో మతం మారిన కుల వివక్ష , అణచివేత పోవడం లేదని ఆవేదన చెందారు. దళితులకు మాత్రమే మతం మారే మత స్వేచ్ఛ లేనప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14,15,25 ఇంకెందుకని మండిపడ్డారు. క్రైస్తవ మతం మారిన అగ్రకులాలకు ఈ. డబ్ల్యూ.ఎస్. ద్వారా 10 శాతం రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగ రంగాలలో కల్పిస్తున్నప్పుడు, అలాగే క్రైస్తవ మతం మారిన ఎస్టీలకు ఎస్టీ హోదా కొనసాగిస్తున్నప్పుడు క్రైస్తవ మతం మారిన దళితులకు మాత్రం 15 శాతం రిజర్వే షన్లు ఎందుకు వర్తించవని ప్రశ్నించారు. దళిత క్రైస్తవులు ఎస్సీ హోదాను సాధించేవరకు ఐక్య ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యం.బి. యెరూషలేము చర్చి పాస్టర్ రెవ.జయరాజు బందేల, ఎం.బి.చర్చి జాయింట్ సెక్రెటరీ,అడ్వకేట్ యం.హిజి కియా,నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్.సి.సి.) జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్, దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెకంటి భాస్కర్, ఏ.పి.ఎన్జీ జీవో జిల్లా వైస్ ప్రెసిడెంట్ యం. సురేష్ వరప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి యస్.రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్లి మహదేవ్ మాదిగ, ఉపాధ్యాయులు బి. ప్రసన్న రాజు,అంపయ్య, ఎరుకల కృష్ణ, కదిరికోట సుప్రసాద్, యం. ప్రవీణ్ కుమార్,యం. లోక్ నాథ్, కెవిపిఎస్ నాయకులు సుమాల అంతోని, సుమాల రాజు, డివైఎఫ్ఐ అడ్డాకుల సురేష్, ఎమ్మిగనూరు మండల దళిత నాయకులు గుడికల్ స్వామి దాసు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొమ్మినేని భోజరాజు,ఆర్.సి.యం చర్చి యూత్ సభ్యులు ప్రవీణ్ కుమార్, రాహుల్,రిటైర్డ్ పోస్ట్ మ్యాన్ దేవిడ్, సప్లయర్స్ బంగారప్ప,దర్జీ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# కిడ్నీ బాధిత యువతికి రూ.10 వేల హెల్త్ పింఛన్ అందజేత

**నిరుపేద వ్యాధిగ్రస్తులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది : ఎంపీటీసీ కరకా వెంకటరమణ**

**మోతుగూడెం, మే 2 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా బొడ్డగండి గ్రామ పంచాయతీ పరిధిలోని జెండాకూపి గ్రామానికి చెందిన కిడ్నీ బాధితురాలు కొర్రా లక్ష్మీ అనే యువతికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 వేల హెల్త్ పింఛన్‌ను స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ శనివారం ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కరకా వెంకటరమణ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుపేదలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అండగా నిలిచి సంక్షేమ పథకాల ద్వారా భరోసా కల్పిస్తోందన్నారు. బొడ్డగండి గ్రామ పంచాయతీ పరిధిలోనే ఇలాంటి రూ.10 వేల హెల్త్ పింఛన్లు మూడు మంజూరు కావడం ప్రభుత్వ ప్రజాహిత దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎదురవుతున్న ప్రతి సమస్యను స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి ద్వారా ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మండల కేంద్రం దూరంగా ఉండటంతో ప్రజలు నేరుగా పరిపాలనాధికారులను కలుసుకొని సమస్యలు వివరించలేకపోతున్నారని, ఫలితంగా ఈ ప్రాంతం అభివృద్ధికి దూరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకించి రెవిన్యూ విభాగంలో వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం దాఖలైన దరఖాస్తులు సుమారు మూడు వేల వరకు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు దరఖాస్తు చేసుకునే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో పరిపాలనా సౌలభ్యం కోసం ప్రజలు ప్రత్యేక మండలాన్ని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి ఎన్. రఘుబాబు, సచివాలయ సిబ్బంది కృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం, ప్రవీణ్, పంచాయతీ సిబ్బంది రాజు, రతన్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.



# రామచంద్రపురం బీటీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్





**తేది. 02/05/2026.**

**ప్రజా జ్యోతి రిపోర్టర్:- యం. నరేష్. పాతపట్నం** ఎంజి ఎన్ఆర్ ఈజీఎస్ నిధుల అంచనా విలువ 50.00 లక్షల రూపాయలతో పూర్తి చేసిన బీటీ రోడ్ ను ప్రజలకు అంకితం చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ రామచంద్రపురం గ్రామ ప్రజల దశాబ్దాల కళ నెరవేర్చిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం మండలం పరిధిలో తెంబూరు లంబ రోడ్ నుండి రామచంద్రపురం గ్రామానికి రూ.50.00 లక్షలు ఎంజి ఎన్ఆర్ ఈజీఎస్. నిధులతో నిర్మించిన బీటీ రోడ్డును శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొన్ని దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న రహదారి సమస్యకు నేటితో శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. ఎన్నో దశాబ్దాలుగా రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న రామచంద్రపురం గ్రామ ప్రజలకు ఈ బీటీ రోడ్డు ఒక వరంగా మారిందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని, ఈ రోడ్డు నిర్మాణం వల్ల రామచంద్రపురం గ్రామ ప్రజలకు , విద్యార్థులకు రాకపోకలు సులభతరం అవుతాయని, పేర్కొన్నారు.ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి వంటి పథకాల ద్వారా విస్తృతంగా నిధులు కేటాయిస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు,అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 15 సంవత్సరాలగా విజయ బేరి మోగిస్తున్నారు.

**పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు భళా.**

**ముత్తుకూరు, మే 2( ప్రజా జ్యోతి )** గత 15 సంవత్సరాలుగా ముత్తుకూరు మండల కేంద్రంలో ఉన్న ఊటుకూరు బ్రహ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విజయ బేరి మోగిస్తున్నారు. కష్టపడి చదువుకోవడం ఈ నేపథ్యంలో సత్తా చాటడం ఆ స్కూలుకే చెందింది. ఉన్నతమైన ఆశయంతో నెలకొల్పిన వీబీఆర్ ఉన్నత శిఖరాలు అందుకుంటుంది. ఈ సందర్భంగా శనివారం విద్యార్థులను స్కూలు యాజమాన్యం అభినందించింది. మండల స్థాయిలో ఖ్యాతి రెడ్డి 591 మార్కులతో మండల, స్కూల్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. నాగచైత్రిక అనే విద్యార్థిని 588 మార్కులతో మండల స్థాయిలో మూడో స్థానాన్ని సాధించారు. స్కూల్ స్థాయిలో రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అదేవిధంగా అఖిలజ, మహేష్ 587 సమాన మార్కులతో మూడో స్థానం పొందారు. 104 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా పూర్తిస్థాయి ఉత్తీర్ణత సాధించినారని స్కూల్ యాజమాన్యం తెలియజేసింది. 102 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో, ఇద్దరు విద్యార్థులు ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులు అయినట్లు తెలిపారు. 34 మంది విద్యార్థులు 550 పైగా మార్పు సాధించగా 32 మంది విద్యార్థులు 550 నుంచి 500 మధ్య మార్కులు సాధించినట్లు స్కూల్ యాజమాన్యం తెలిపింది. 104 మందిలో 66 మందికి పైగా విద్యార్థులు500 మార్కులు పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, వైస్ చైర్ పర్సన్ శైలజ రెడ్డి, ప్రిన్సిపల్ రమేష్, క్యాంపస్ పర్యవేక్షకులు శివ కుమార్ రెడ్డి సంయుక్తంగా విద్యార్థులను అభినందించి ప్రశంసించారు. అదేవిధంగా తెలుగు సబ్జెక్ట్ నందు ఐదు మంది విద్యార్థులు గణితంలో 6 మంది, సోషల్ నందు 13 మంది విద్యార్థులు, సైన్స్ లో ఒకరు నూటికి నూరు శాతం మార్కులు పొందారు. అంకితభావం, క్రమశిక్షణ, సమయస్ఫూర్తి, విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం, తదితర అంశాలతో ఈ స్కూలు ముందుకు నడుస్తూ ఉందని స్కూల్ యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## పాలకొల్లు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకారం.



**పోడూరు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. మే. 2.** పాలకొల్లు బార్ అసోసియేషన్ కు ఏకగ్రీవంగా ఎన్నికయిన నూతన కార్యవర్గం బార్ అసోసియేషన్ హాలు నందు జరిగిన కార్యక్రమంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన ఎన్నికల అధికారి బండి సుందర రామమూర్తి, ఎన్నికల అధికారి భావన సునీల్ లు నూతన కార్యవర్గానికి అధికారికంగా బాధ్యతలు అప్పగించారు.అసోసియేషన్ సంక్షేమానికి అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చెయ్యాలని వారు సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పాముల చిట్టిబాబు ప్రదాన కార్యదర్శిగా ముత్యాల వెంకట రంగారావు బాధ్యతలు చేపట్టి మాట్లాడారు. అసోసియేషన్ పేరు ప్రతిష్ట లను మరింత పెంచుతానని అధ్యక్షులు చిట్టిబాబు తెలుపగా, సభ్యుల సమస్యల పరిష్కారమునకు ప్రాధాన్యత ఇస్తామని ప్రదాన కార్యదర్శి ముత్యాల వెంకట రంగారావు పేర్కొన్నారు.ఉపాధ్యక్షునిగా సిద్దానికోట రామలింగేశ్వర రావు సంయుక్త కార్యదర్శిగా ముమ్మిడివరపు ఆంజనేయులు లైబ్రరీ కార్యదర్శిగా బి శ్రీనాథ్ కండిబోయిన కోశాధికారిగా కొండవీటి నాగ దుర్గావతి క్రీడలు సాంస్కృతిక కార్యదర్శిగా వారణాసి వెంకటేశ్వర్లు మహిళా ప్రతినిధిగా గూడపాటి సత్యశ్రీ మరో ఆరుగురు కార్యవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని కార్యక్రమంలో పాల్గొన్నవారు పూలమాలలు వేసి అభినందించారు.

## నూతన డిసిసి బ్యాంకు ప్రారంభోత్సవం హాజరైన : డిసిసి బ్యాంక్ చైర్మన్



**గోపవరం మే 2 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రొద్దుటూరు పట్టణంలో నూతన డిసిసి బ్యాంక్ భవనాన్ని ప్రారంభించిన ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ప్రొద్దుటూరు లో మైదుకూరు రోడ్డు నందు, కొత్త ఆటో నగర్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన కడప జిల్లా సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ (డీసీసీ బ్యాంక్) భవనాన్ని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఇంతకుముందు మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ ఎదురుగా ఉన్న డీసీసీ బ్యాంక్ శాఖను, ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండే విధంగా కొత్త ఆటో నగర్ ఎదురుగా నూతన భవనానికి మార్చడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మరియు యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి శాలువాతో ఘనంగా సత్కారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి , బ్యాంక్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం, సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా నూతన భవనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు, మహిళా సంఘాలు మరియు ఖాతాదారులకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బ్యాంక్ సిబ్బంది మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ఉపాధి కూలీల పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి



**సిఐటియు మండల కన్వీనర్ పాయం సీతారామయ్య డిమాండ్**

**కూనవరం, మే 2 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న కూలీ డబ్బులను తక్షణమే చెల్లించాలని సిఐటియు కూనవరం మండల కన్వీనర్ పాయం సీతారామయ్య డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకంలో మార్పులు చేసిన కారణంగా కూలీలకు కనీస వసతి సౌకర్యాలు కూడా అందడం లేదని ఆయన విమర్శించారు. రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నా ఉపాధి కూలీలకు ఇచ్చే వేతనాలు పెంచడం లేదని తెలిపారు. నెలలు తరబడి కూలీ డబ్బులు చెల్లించకపోవడంతో చేసిన పనిదినాల మొత్తానికి డబ్బులు వస్తాయో లేదో అనే అనుమానం కూలీలలో నెలకొన్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కూలీల తరపున పలు డిమాండ్లు చేశారు. పెండింగ్ కూలీ డబ్బులను వెంటనే చెల్లించడంతో పాటు 30 శాతం సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని కోరారు. రెండు పూటల పేస్ యాప్ విధానాన్ని రద్దు చేసి ప్లే స్లిప్పులు ఇచ్చే విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పనిస్థలాల్లో కూలీలకు మజ్జిగ, మంచినీరు, టెంట్లు ఏర్పాటు చేసి మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకూలిని రూ.600కు పెంచాలని, లేట్ పేమెంట్ చేసినప్పుడు వడ్డీతో కలిపి చెల్లించాలని ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో సోడే శ్రీరాములు నారాయణ, వెంకటేష్, చిచ్చుడి సరిత, రాజ్యలక్ష్మి, వీరయ్య, పాయం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణపట్నం హై స్కూల్ విద్యార్థులకు అభినందనలు.



**ముత్తుకూరు, 2 (ప్రజా జ్యోతి )** పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ఘన విజయం సాధించిన కృష్ణపట్నం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూలు హెడ్మాస్టర్ సరళ తో పాటు ఎస్ఎంసి కమిటీ శనివారం ప్రత్యేక అభినందనలు తెలియజేసింది. కృష్ణపట్నం హైస్కూలు 93శాతం ఫలితాలు సాధించడంపై గ్రామంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు. కరణం మహేశ్వరి (ప్రథమ స్థానం 577) కరణం కార్తిక( ద్వితీయ స్థానం 576) తిలోత్తమ( తృతీయ స్థానం 575) మార్కులు సాధించినారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకోవాలని హెడ్ మాస్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి పూట కాఫీ తాగితే నిద్రకే కాదు.. ఈ విషయాల్లోనూ సమస్యలే వస్తాయి..



చాలా మంది కాఫీని ఇష్టంగా తాగుతూ ఉంటారు. పగటి పూట మాత్రమే కాకుండా రాత్రి కూడా కాఫీని తాగుతూ ఉంటారు. ఇలా రాత్రి సమయంలో కాఫీ తాగడం వల్ల నిద్ర భంగం అవుతుందన్న సంగతి అందరికీ చాలాకాలంగా తెలిసిందే. అయితే తాజా పరిశోధన ప్రకారం, ఇది కేవలం నిద్రపై ప్రభావం చూపడమే కాకుండా ప్రవర్తనపై కూడా ప్రభావం చూపిస్తుందని వెల్లడైంది. ముఖ్యంగా మహిళల్లో ఆత్రుత ప్రమాదకర నిర్ణయాల వైపు మొగ్గు చూపే అవకాశముందని అధ్యయనం చెబుతోంది. కాఫీలో ఉండే కెఫీన్ శక్తివంతమైన ఉద్దీపక పదార్థం. ఇది మెదడులో నిద్రను ప్రోత్సహించే అడెనోసిన్ అనే రసాయనాన్ని నిరోధించి మేల్కొలుపును పెంచుతుంది. అందుకే రాత్రివేళ కాఫీ తాగితే నిద్రపోవడం కష్టమవుతుంది.

**ఆలోచించకుండా స్పందించే అవకాశం..**

కానీ తాజా పరిశోధనలు ఈ ప్రభావం నిద్రకే పరిమితం కాదని సూచిస్తున్నాయి. ఈ అధ్యయనం ప్రకారం, రాత్రి సమయంలో కెఫీన్ తీసుకున్నప్పుడు ప్రవర్తన నియంత్రణ తగ్గే అవకాశం ఉంటుందని తేలింది. పరిశోధకులు ఫ్రూట్ ఫ్లైస్‌పై చేసిన పరీక్షల్లో, రాత్రివేళ కెఫీన్ తీసుకున్న వాటిలో ఆలోచించకుండా స్పందించే స్వభావం ఎక్కువగా కనిపించినట్లు గుర్తించారు. అవి ప్రతికూల పరిస్థితుల్లో కూడా తమ చర్యలను నియంత్రించలేకపోయినట్లు గమనించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఇదే ప్రభావం పగటిపూట కెఫీన్ తీసుకున్నప్పుడు కనిపించలేదు. అంటే కాఫీ తాగే సమయం చాలా కీలకమని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. మహిళల్లో ఈ ప్రభావం మరింతగా ఉంటుందని పరిశోధన సూచిస్తోంది.


**మహిళల్లో వేరుగా..**

హార్మోన్లు, మెటబాలిజం, మెదడు రసాయనాల వ్యత్యాసాల కారణంగా కెఫీన్ ప్రభావం మహిళల్లో వేరుగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇదే కారణంగా మహిళల్లో ఆత్రుత, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలు ఎక్కువగా కనిపించే అవకాశం ఉంటుంది. కెఫీన్ మెదడులో డోపమైన్, నోరెపినెఫ్రిన్ వంటి న్యూరోట్రాన్స్‌మిటర్లను ఉత్తేజితం చేస్తుంది. ఇది దృష్టి కేంద్రీకరణకు సహాయపడినా, అధిక స్థాయిలో ఉంటే మెదడును అతిగా ఉత్తేజితం చేస్తుంది. ముఖ్యంగా రాత్రి సమయంలో శరీరం విశ్రాంతికి సిద్ధమవుతున్నప్పుడు ఇది సహజ రిథమ్‌ను దెబ్బతీస్తుంది. నిద్రలేమి వల్ల నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, భావోద్వేగ నియంత్రణ తగ్గిపోతాయి. ఈ పరిస్థితిలో కెఫీన్ కూడా తోడైతే, ఆలోచించకుండా నిర్ణయాలు తీసుకునే ప్రమాదం పెరుగుతుంది. ఇది ఆర్థిక నిర్ణయాలు, డ్రైవింగ్, ఇతర ప్రవర్తనలపై కూడా ప్రభావం చూపిస్తుంది.

**దీర్ఘకాలంలో ప్రతికూల ప్రభావం..**

అయితే ప్రస్తుతం వేగవంతమైన జీవనశైలిలో, రాత్రివేళ పని చేయడానికి చాలా మంది కాఫీపై ఆధారపడుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, నైట్ షిఫ్ట్ వర్కర్లు ఎక్కువగా కెఫీన్ తీసుకుంటున్నారు. ఇది తాత్కాలికంగా మెళకువను ఇచ్చినా, దీర్ఘకాలంలో నిద్ర, ప్రవర్తనపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. కాఫీ తాగడంలో పరిమితి మాత్రమే కాకుండా సమయం కూడా ముఖ్యమని ఈ అధ్యయనం చెబుతోంది. రాత్రివేళ కాఫీ తాగడం తగ్గించి, పగటిపూట మాత్రమే తీసుకోవడం ద్వారా నిద్ర నాణ్యతతోపాటు మెదడు పనితీరు, నిర్ణయ సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# ఈ లక్షణాలు కనిపిస్తుంటే కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నట్లే.. ఏం చేయాలంటే..



ప్రస్తుతం చాలా మందిని వేధిస్తున్న అనారోగ్య సమస్యల్లో హై కొలెస్ట్రాల్ సమస్య కూడా ఒకటి. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లే ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. హై కొలెస్ట్రాల్ అనేది సాధారణంగా కనిపించేదే అయినప్పటికీ, ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు దానిని హై కొలెస్ట్రాల్ అంటారు. ఇది కణాల నిర్మాణం, హార్మోన్ల తయారీలో అవసరమైన పదార్థమే అయినప్పటికీ, అధికంగా ఉండటం గుండె సంబంధిత వ్యాధులకు కారణమవుతుంది. కొలెస్ట్రాల్‌లో ప్రధానంగా రెండు రకాలు ఉంటాయి. ాణూ (లో-డెన్సిటీ లిపోప్రోటీన్), దీనిని బ్యాడ్ కొలెస్ట్రాల్ అంటారు, ఎణూ (హై-డెన్సిటీ లిపోప్రోటీన్), దీనిని గుడ్ కొలెస్ట్రాల్ అంటారు. ాణూ స్థాయిలు పెరిగితే రక్తనాళాల్లో ప్లాక్ పేరుకుపోయి అవి ఇరుకవుతాయి. దీనివల్ల గుండెజబ్బులు, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది.

**పరోక్ష సంకేతాలు..**

హై కొలెస్ట్రాల్‌కు ప్రత్యేకంగా కనిపించే లక్షణాలు సాధారణంగా ఉండవు. అందుకే దీనిని సైలెంట్ ప్రాబ్లమ్ గా కూడా పేర్కొంటారు. రక్త పరీక్ష ద్వారానే దీన్ని కచ్చితంగా గుర్తించవచ్చు. అయితే కొన్నిసార్లు పరోక్షంగా కనిపించే కొన్ని సంకేతాలు ఉంటాయి. కొంతమందిలో ఛాతినొప్పి (అంజైనా), శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట వంటి సమస్యలు కనిపిస్తాయి. అలాగే మోచేతులు, మోకాళ్లు లేదా కండరాల దగ్గర పసుపు రంగులో ఉండే కొవ్వు గడ్డలు కనిపించడం, కళ్ల మూలల్లో పసుపు మచ్చలు రావడం, కళ్లలోని ఐరిస్ చుట్టూ తెలుపు లేదా బూడిద రంగు వలయం ఏర్పడటం వంటి లక్షణాలు కూడా ఉంటాయి. అయితే ఇవి నేరుగా హై కొలెస్ట్రాల్ లక్షణాలు కాకుండా, దీని వల్ల కలిగే సమస్యల సూచనలు. ముఖ్యంగా అథెరోస్క్లిరోసిస్ (రక్తనాళాల్లో ప్లాక్ పేరుకుపోవడం) వల్ల రక్తప్రసరణ తగ్గి పలు లక్షణాలు కనిపిస్తాయి.

## చక్కెరకు బదులుగా వాడుకోవాల్సిన ప్రత్యామ్నాయ తీపి పదార్థాలు ఇవే..




తీపి కోసం ఎక్కువగా చక్కెరపై ఆధారపడుతూ ఉంటారు. అనేక తీపి వంటకాల్లో చక్కెరను ఉపయోగిస్తూ ఉంటారు. అయితే చక్కెరపై చాలా మందికి మిశ్రమ భావనలు ఉంటాయి. ఆరోగ్యానికి మంచిది కాదని తెలిసినా, తీపి పదార్థాలు తినకుండా ఉండలేరు. అయితే ఇప్పుడు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, రుచి తగ్గకుండా ఉపయోగించుకునే సహజ ప్రత్యామ్నాయ స్వీట్‌నర్లు అందుబాటులోకి వచ్చాయి. ఇవి గ్లైసెమిక్ ఇండెక్స్, పోషకాలు, రుచుల్లో తేడా కలిగి ఉన్నప్పటికీ భారతీయ వంటకాలలో సులభంగా ఉపయోగించుకోవచ్చు. అయితే ఒక ముఖ్యమైన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. తెల్ల చక్కెరకు బదులుగా ఆరోగ్యకరమైన స్వీట్‌నర్ వాడుతున్నప్పటికి ఎక్కువగా తినొచ్చనే అర్థం కాదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం, రోజువారీ క్యాలరీలలో 10 శాతం కన్నా తక్కువ మాత్రమే చక్కెరల నుంచి రావాలి. నిపుణులు రోజుకు రెండు టీ స్పూన్లు మించకూడదని సూచిస్తున్నారు. చక్కెరకు బదులుగా వాడుకోదగిన ఇతర స్వీట్‌నర్ల గురించి అలాగే వాటిని ఎలా తీసుకోవాలి.. అన్న వివరాల గురించి వారు వివరిస్తున్నారు.

**బెల్లం, తేనె..**

భారతీయ ఇళ్లలో తరతరాలుగా ఉపయోగిస్తున్న బెల్లం ఒక మంచి ప్రత్యామ్నాయం. ఇది తక్కువ ప్రాసెసింగ్‌తో తయారవుతుంది కాబట్టి ఐరన్, కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉంటాయి. దీని రుచి గాఢంగా ఉండి ఖీర్, హల్వా, లడ్డూల వంటి వంటకాలకు ప్రత్యేకమైన టేస్ట్ ఇస్తుంది. తేనె కూడా మరో ఆరోగ్యకరమైన స్వీట్‌నర్. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, ఎంజైములు ఉంటాయి. అయితే తేనెను అధిక ఉష్ణోగ్రతకు వేడి చేయకూడదు. చల్లని లేదా స్వల్పంగా వేడిగా ఉన్న పదార్థాల్లో కలిపి వాడుకోవాలి. అదే విధంగా ఖర్జూరాలు (డేట్స్), డేట్ సిరప్ సహజంగా తీపి కలిగినవి.

# ఈ లక్షణాలు కనిపిస్తే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం సరిగ్గా లేనట్లే..



ప్రస్తుత కాలంలో జీవనశైలి మార్పులు, ప్రాసెస్డ్ ఆహారం, ఒత్తిడి, నిద్రలేమి వంటి కారణాలతో ఆరోగ్య సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఎక్కువమందిలో కనిపిస్తున్నాయి. చాలా సందర్భాల్లో బయటికి కనిపించే లక్షణాలనే పట్టించుకుంటారు కానీ వాటి మూల కారణం గట్ (జీర్ణ వ్యవస్థ) ఆరోగ్యంతో సంబంధం ఉండొచ్చని గుర్తించరు. అందుకే గట్ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరం. ఇక శరీర ఆరోగ్యానికి గట్ (+బ్) ఎంత ముఖ్యమో కొత్త పరిశోధనలు మరోసారి స్పష్టం చేస్తున్నాయి. సెకండ్ బ్రెయిన్ గా పిలిచే గట్ సరిగా పనిచేయకపోతే, అది కేవలం జీర్ణక్రియకే కాకుండా మెదడు పనితీరు, రోగనిరోధక శక్తి, చర్మ ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. 16వ ప్రోబయోటిక్ సింపోజియంలో నిపుణులు వెల్లడించిన వివరాల ప్రకారం, భారత్‌లో 10 మందిలో 7 మంది ఏదో ఒక గట్ సమస్యతో బాధపడుతున్నారని వెల్లడైంది.

**జీర్ణ వ్యవస్థలో వాపు పెరిగితే..**

గట్ అసమతుల్యత అనేది చాలా సార్లు స్పష్టంగా కనిపించని లక్షణాల ద్వారా బయటపడుతుంది. వీటిని సాధారణంగా గమనించకుండా వదిలేస్తారు. అయితే ఈ సంకేతాలను ముందుగానే గుర్తిస్తే, ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. గట్ అసమతుల్యతను సూచించే సంకేతాల గురించి వైద్యులు వివరిస్తున్నారు. గట్ అసమతుల్యతకు ఒక ముఖ్య సంకేతం తలలో నిరంతరం చుండ్రు లేదా దురద. గట్‌లో ఇన్‌ఫ్లమేషన్ పెరిగితే అది చర్మంపై కూడా ప్రభావం చూపుతుంది. మంచి బ్యాక్టీరియా, చెడు బ్యాక్టీరియా మధ్య సమతుల్యత కోల్పోతే ఈ సమస్యలు వస్తాయి. అలాగే కారణం తెలియని అలసట కూడా గట్ సమస్యలకు సంకేతంగా నిలుస్తుంది. సరిపడా విశ్రాంతి తీసుకున్నా కూడా అలసటగా అనిపిస్తే, అది శరీరానికి అవసరమైన పోషకాలు సరిగ్గా శోషించకపోవడం వల్ల అవుతుంది.

**చక్కెర పట్ల ఆకర్షణ పెరగడం..**

మూడవ లక్షణం మూడ్ స్వింగ్స్ లేదా ఆందోళన. గట్, మెదడు మధ్య ఉన్న సంబంధం (గట్-బ్రెయిన్ యాక్సిస్) వల్ల గట్ ఆరోగ్యం ప్రభావితం అయితే సెరోటోనిన్ ఉత్పత్తి తగ్గి భావోద్వేగాల్లో మార్పులు వస్తాయి. అలాగే బ్లోటింగ్ (ఉబ్బరం), అసమాన మల విసర్జన కూడా గట్ సమస్యలకు ప్రధాన సంకేతాలు. ఇవి ఇర్రిటబుల్ బవెల్ సిండ్రోమ్ వంటి సమస్యలకు దారితీస్తాయి. ఈ లక్షణాలు నిరంతరం ఉంటే వైద్యులను సంప్రదించడం అవసరం. చక్కెర పట్ల ఆకర్షణ పెరగడం కూడా గట్ అసమతుల్యతకు మరో సూచన. గట్‌లో చెడు బ్యాక్టీరియా పెరిగితే అవి చక్కెరపై ఆధారపడతాయి. దీంతో తీపి తినాలనే కోరిక పెరుగుతుంది. చర్మంపై మొటిమలు లేదా బ్రేకౌట్స్ రావడం కూడా గట్ ఆరోగ్యంతో సంబంధం కలిగి ఉంటుంది.

**అధికంగా ప్రాసెస్డ్ ఫుడ్ ను తింటే..**

అధికంగా ప్రాసెస్డ్ ఫుడ్ తీసుకోవడం వల్ల గట్ బలహీనపడి చర్మ సమస్యలు పెరుగుతాయి. తరచూ జలుబు, ఇన్ఫెక్షన్లు రావడం లేదా రోగనిరోధక శక్తి తగ్గడం కూడా గట్ సమస్యల వల్లే జరుగుతుంది. ఎందుకంటే శరీరంలోని 70 ఇమ్యూన్ కణాలు గట్‌లోనే ఉంటాయి. ఇక గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. ఫైబర్ అధికంగా ఉన్న ఆహారం, ఫెర్మెంటెడ్ ఫుడ్స్ తీసుకోవడం, తగినంత నీరు తాగడం అవసరం. అలాగే సరైన నిద్ర, ఒత్తిడి నియంత్రణ, రోజువారీ వ్యాయామం కూడా ముఖ్యమైనవి. గట్ ఆరోగ్యం శరీర మొత్తం ఆరోగ్యానికి పునాది. శరీరం ఇచ్చే చిన్న సంకేతాలను నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైతే వైద్యులను సంప్రదించడం ద్వారా దీర్ఘకాలిక సమస్యలను నివారించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

## బిజినెస్

### టెక్ మహీంద్రా చేతికి కెనడా ఐటీ కంపెనీ




**న్యూఢిల్లీ:** ఐటీ సేవల దిగ్గజం టెక్ మహీంద్రా కెనడా కంపెనీ అల్లూరి టెక్నాలజీస్ ఇంక్(అవాంట్)ను కొనుగోలు చేయనుంది. ఇందుకు ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీనిలో భాగంగా తొలుత 85% వాటాను సొంతం చేసుకోనుంది. ఇందుకు 2.8 కోట్ల కెనడియన్ డాలర్ల(రూ. 171 కోట్లు) వెచ్చించనుంది. మూడేళ్ల తదుపరి మిగిలిన 15% వాటాను ముందుగా నిర్ణయించిన ధర ప్రకారం కొనుగోలు చేయనున్నట్లు టెక్ మహీంద్రా పేర్కొంది. అవాంట్‌తో.. సొంత అనుబంధ కంపెనీ టెక్ మహీంద్రా కన్సల్టింగ్ గ్రూప్(టీఎంసీజీ) వాటా కొనుగోలు ఒప్పందం(ఎస్‌పీఏ) కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. తాజా కొనుగోలుతో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సరవసులు, ఇన్సూరెన్స్(బీఎఫ్ఎస్ఐ) విభాగంలో మరింత బలపడే వీలున్నట్లు తెలియజేసింది. 2029 జూన్ 30కల్లా మిగిలిన 15% వాటా సైతం దక్కించుకోనున్నట్లు వెల్లడించింది. ఈ కొనుగోలు ద్వారా ఉత్తర అమెరికా మార్కెట్‌లో టెక్ మహీంద్రా తన ఉనికిని మరింత సుస్థిరం చేసుకోనుంది. ముఖ్యంగా అల్లూరి టెక్నాలజీస్‌కు ఉన్న డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ నైపుణ్యం, టెక్ మహీంద్రా గ్లోబల్ నెట్‌వర్క్‌కు తోడవ్వడం వల్ల క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాల్లో కొత్త ప్రాజెక్టులను చేజిక్కించుకునే అవకాశం ఉంటుంది.

### పోస్టాఫీసు బ్యాంక్‌లో కొత్త అకౌంట్.. జీరో బ్యాలెన్స్‌తో..




కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేసే ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ కొత్త అకౌంట్‌ను తీసుకొచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా శక్తికి ఆర్థికంగా మరింత ఊతమిచ్చేందుకు 'స్వయం సహాయక బృందాల పొదుపు ఖాతా'ను ప్రత్యేకంగా ప్రారంభించింది. ఎటువంటి ఛార్జీలు లేని ఈ ఖాతా ద్వారా మహిళా సంఘాలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ కానున్నాయి.

ఈ ఖాతా ప్రత్యేకతలు ఇవే..

మహిళా సంఘాల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ ఖాతాలో అనేక ఆకర్షణీయమైన ఫీచర్లు ఉన్నాయి.

జీరో బ్యాలెన్స్: ఖాతాలో కనీస నిల్వ ఉంచాల్సిన అవసరం లేదు. దీనిపై ఎలాంటి జరిమానాలు ఉండవు.

పరిమితి: ఈ ఖాతాలో గరిష్టంగా రూ. 2,00,000 వరకు నగదును ఉంచుకోవచ్చు.

ఉచిత సేవలు: నగదు జమ ఉపసంహరణపై ఎలాంటి ఛార్జీలు వసూలు చేయరు. అలాగే, క్యూఆర్ కార్డ్ కూడా ఉచితంగానే అందజేస్తారు. ఖాతా మూసివేతకు కూడా ఎటువంటి ఛార్జీలు లేకపోవడం విశేషం.

# సామాన్యుడిపైకి గ్యాస్ మిస్సైల్

## వాణిజ్య ఎల్‌పీజీ ధర 5 నెలల్లో రూ.1,491 పెంపు

**న్యూఢిల్లీ :** కార్మిక దినోత్సవం రోజున ప్రజలకు కేంద్రంలోని మోదీ సర్కార్ ఊహించని గిఫ్ట్ ఇచ్చింది. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం ఎలా ఉన్నప్పటికీ ప్రజలపై ఎటువంటి ఇంధన భారం మోపబోమని ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ముందు పదేపదే హామీ ఇచ్చిన బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. ఎన్నికలు ముగిసిన వెంటనే ప్లేట్ ఫిరాయించింది. ప్రజలపై గ్యాస్ పిడుగు వేసింది. దేశవ్యాప్తంగా హోటళ్లు, రెస్టారెంట్లు, చిరు టిఫిన్ సెంటర్లు ఉపయోగించే వాణిజ్య సిలిండర్‌పై రికార్డు స్థాయిలో మోయలేని భారం మోపింది. 19 కిలోల సిలిండర్‌పై దేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఒకేసారి రూ.993 పెంచేసింది. దీంతో ఢిల్లీలో దాని ధర రూ. 3,071.50కి చేరింది. అలాగే 5 కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్ల ధరలను ఒక్కో బాటిల్‌కు రూ. 549 నుంచి రూ. 810.50కి పెంచింది. 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్ (డొమెస్టిక్ ఎల్‌పీజీ) ధర ప్రస్తుతం రూ. 913 కాగా, 5 కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్ ధర దానికంటే కొంచెం తక్కువగా ఉంది. అలాగే టెలికం సిగ్నల్ టవర్లు వంటి పారిశ్రామిక వినియోగదారులు వాడే బల్క్ డీజిల్ ధర లీటరుకు రూ. 137 నుంచి రూ. 149కి పెరిగింది. పెట్రోల్ పంపుల వద్ద లభించే లీటరు డీజిల్ ధర రూ. 87.62తో పోలిస్తే ఈ ధరలు ఎక్కువ. అంతర్జాతీయ విమానయాన సంస్థల జెట్ ఇంధనం ధరను కూడా ప్రభుత్వం భారీగా పెంచింది. వాణిజ్య ఎల్‌పీజీ ధర గడచిన 5 నెలల్లో రికార్డు స్థాయిలో రూ. 1,491 పెరిగింది. మార్చి 1 రూ. 28 పెంచగా మార్చి 7న రూ. 114.5 పెంచారు. తాజాగా రికార్డు స్థాయిలో రూ. 993 పెంచుతున్నట్లు ప్రభుత్వ అధీనంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ శుక్రవారం ప్రకటించింది. ఈ పెంపు వల్ల



దేశవ్యాప్తంగా ఉన్న హోటళ్లు, చిన్న టిఫిన్ సెంటర్ల నిర్వహణ ఖర్చులు విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రభావం నేరుగా వినియోగదారుడిపై పడే అవకాశం అధికంగా ఉంది. కాగా , విమానయాన సంస్థలు, వినియోగదారులను కాపాడేందుకు ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు పెరుగుతున్న ప్రపంచ ఇంధన ధరల భారాన్ని భరించాలని నిర్ణయించుకున్నాయని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఐఓసీ) తెలిపింది. పెట్రోల్, డీజిల్, గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ల రిటైల్ ధరలు స్థిరంగా ఉండగా అంతర్జాతీయ ధరల అస్థిరత నుండి వినియోగదారులను రక్షించడం, సాధారణ ప్రజలను ప్రభావితం చేసే కీలక ఇంధనాల ధరలలో ఎటువంటి సవరణ జరగలేదని ఐఓసీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ముడి సరుకుల ఖర్చుల ఆధారంగా ప్రతి నెలా ఒకటో తేదీన ఏటీఎఫ్ ధరలను సవరిస్తారు.

**ఏటీఎఫ్ ధర 5% పెంపు**

అంతర్జాతీయ విమానయాన సంస్థల జెట్ ఇంధన ధరలను 5 శాతం పెంచారు. వరుసగా ఇది రెండో నెల పెంపు. ప్రభుత్వ రంగ చమురు సంస్థల ప్రకారం భారత్‌లో అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయానికి నిలయమైన ఢిల్లీలో అంతర్జాతీయ విమానయాన సంస్థలకు ఏటీఎఫ్ ధరలను కిలోలీటరుకు 76.55 డాలర్లు లేదా 5.33 శాతం పెంచి 511.86 డాలర్లకు చేర్చారు. మొత్తం వినియోగంలో దాదాపు 90 శాతం వాటా ఉన్న పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలు యథాతథంగా ఉన్నాయని ఐఓసీ తెలిపింది.

**డొమెస్టిక్ ఎల్పీజీ యథాతథం**

గృహ వినియోగ వంటగ్యాస్ ధరలు యథాతథంగా ఉన్నాయి. మార్చి 7న చివరిసారిగా ధరలను సవరించారు. అప్పుడు 14.2 కిలోల సిలిండర్‌పై రూ. 60 పెంచారు. ప్రస్తుతం ఢిల్లీలో ఒక గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 913గా ఉంది. గత ఏడాది మార్చిలో లీటరుకు రూ. 2 తగ్గించిన అనంతరం పెట్రోల్, డీజిల్ ధరలు కూడా స్తంభించిపోయాయి. ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ. 94.72 కాగా డీజిల్ ధర లీటరుకు రూ. 87.62గా ఉంది. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం అంతర్జాతీయ బెంచ్‌మార్కులు, మారకపు రేట్లకు అనుగుణంగా నెలవారీగా ఏటీఎఫ్, ఎల్‌పీజీ ధరలను సవరిస్తాయి.

## రిలయన్స్, యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్‌కు బిగ్ డీల్

భారతదేశ ఇంధన భద్రతను బలోపేతం చేసే దిశగా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కీలక అడుగు వేసింది. దేశంలోనే తొలిసారిగా అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్ (యూసీజీ) సాంకేతికతకు వీలు కల్పించేలా రూపొందించిన వాణిజ్య బొగ్గు గనులను రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ దక్కించుకు న్నాయి. ఈ మేరకు నాలుగు బొగ్గు గనులకు సంబంధించిన 'కోల్ మైన్ డెవలప్‌మెంట్ అండ్ ప్రొడక్షన్ అగ్రిమెంట్స్' (సీఎంపీడీఏ)పై సంస్థలు సంతకాలు చేశాయి.

**ఎవరికి ఏ గనులు?**


రిలయన్స్ ఇండస్ట్రీస్: ఆంధ్రప్రదేశ్‌లోని రెచెర్ల, చింతలపూడి సెక్టార్ ఏ1 బొగ్గు గనులను సొంతం చేసుకుంది.

యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్: ఒడిశాలోని బెల్పహార్, తంగార్దిహి ఈస్ట్ బొగ్గు గనులను దక్కించుకుంది.

ఈ నాలుగు గనుల్లో రెండు పాక్షికంగా నిర్వహిస్తున్నావి కాగా, మరో రెండు పూర్తిగా కార్యకలాపాలు సాగిస్తున్నవి.

ఏమిటీ యూసీజీ ప్రత్యేకత?

సాధారణంగా బొగ్గును గనుల నుంచి వెలికితీసి ఆపై విద్యుత్ లేదా ఇంధనం కోసం ఉపయోగిస్తారు. అయితే, యూసీజీ సాంకేతికత అందుకు భిన్నం. ఇది బొగ్గును నేరుగా సీమ్ (నేల లోపల బొగ్గు పొర)లోనే సింథటిక్ వాయువు (సిన్‌గ్యాస్)గా మారుస్తుంది. దీనివల్ల



సంప్రదాయ మైనింగ్ అవసరం ఉండదు. సాధారణ పద్ధతుల్లో దీన్ని వెలికితీయడం కష్టసాధ్యం. ఈ పద్ధతి ద్వారా లోతైన బొగ్గు పొరల నుంచి కూడా సింథటిక్ వాయువును తయారు చేయవచ్చు. బొగ్గు మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం, ఈ గనులలో సాంప్రదాయ మైనింగ్‌తో పాటు యూసీజీ పద్ధతిని కూడా అనుసరించే వెసులుబాటును ఆపరేటర్లకు కల్పించారు. ఇది దేశంలోని ఇంధన వనరులను గణనీయంగా పెంచుతుంది. ఈ ప్రాజెక్టులు కేవలం ఇంధన ఉత్పత్తికే పరిమితం కాకుండా దేశీయ పారిశ్రామిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీని ద్వారా వెలువడే సిన్‌గ్యాస్ యూరియా, అమ్మోనియా తయారీకి కీలకంగా మారుతుంది. ఇది ఎరువుల దిగుమతులపై భారత్‌కున్న ఆధారపడటాన్ని తగ్గించి ఆహార భద్రతకు ఊతమిస్తుంది. కెమికల్స్, పెట్రోకెమికల్స్ తయారీలో సహజ వాయువు, నాఫ్తా స్థానంలో ఈ సిన్‌గ్యాస్‌ను ఉపయోగించి మిథనాల్, డైమిథైల్ ఈథర్ (డీఎంఈ), ఇతర సింథటిక్ ఇంధనాలను స్వదేశంలోనే తయారు చేసే అవకాశం లభిస్తుంది. ఈ నాలుగు ఒప్పందాలతో కలిపి ఇప్పటివరకు వాణిజ్య బొగ్గు వేలం ద్వారా జరిగిన మొత్తం ఒప్పందాల సంఖ్య 138కి చేరుకుంది.

# జీవితంలో ఇంతలా భయపడే రోజు వస్తుందనుకోలేదు

న్యూజిలాండ్ స్టార్, ఢిల్లీ క్యాపిటల్స్ పేసర్ కైలీ జెమీసన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తన జీవితంలో పదిహేనేళ్ల పిల్లాడికి కూడా భయపడాల్సిన రోజు వస్తుందని అస్సలు ఊహించలేదన్నాడు. అతడిని అవుట్ చేసేందుకు ఆసీస్ దిగ్గజ పేసర్ మిచెల్ స్టార్క్‌తో చర్చించాల్సి వచ్చిందని పేర్కొన్నాడు.

**36 బంతుల్లోనే శతక్కొట్టాడు**

అవును.. జెమీసన్ చెప్తున్నది రాజస్తాన్ రాయల్స్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ గురించే!.. ఐపీఎల్-2026లో ఈ లెఫ్టాండర్ బ్యాటర్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఇప్పటికే ఈ సీజన్‌లో తన ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేశాడు వైభవ్. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో 36 బంతుల్లోనే శతక్కొట్టాడు.

**ఎదురుగా ఎవరున్నా డోంట్ కేర్**

ఇక ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్ సందర్భంగా ప్రపంచస్థాయి బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లోనూ సిక్సర్లు బాది తన బ్యాట్ పవరేంటో మరోసారి చాటిచెప్పాడు వైభవ్. ఎదురుగా ఎంతటి దిగ్గజ బౌలర్ ఉన్నా బంతిని బాదడమే లక్ష్యంగా పెట్టుకుని పరుగులు పిండుకుంటున్నాడు.

**నేనూ భయపడ్డా**

ఈ నేపథ్యంలో తాను సైతం వైభవ్ సూర్యవంశీ విషయంలో భయపడ్డాడని కివీస్ స్టార్, ఢిల్లీ పేసర్ కైలీ జెమీసన్ అన్నాడు. కాగా శుక్రవారం నాటి మ్యాచ్‌లో ఢిల్లీ రాజస్తాన్‌తో తలపడ్డ సంగతి తెలిసిందే. జైపూర్ వేదికగా టాస్ గెలిచిన రాజస్తాన్.. తొలుత బ్యాటింగ్ చేసింది. అయితే, ప్రతీ మ్యాచ్‌లోనూ అదరగొడుతున్న ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (6), వైభవ్ సూర్యవంశీ (4)లను త్వరగానే వెనక్కి పంపడంలో ఢిల్లీ సఫలమైంది. వైభవ్‌ను జెమీసన్ బౌల్డ్ చేయగా.. జైసూను



మిచెల్ స్టార్క్ పెవిలియన్‌కు పంపాడు.

**ఢిల్లీ గెలుపు**

ఓపెనర్లు విఫలమైనా రాజస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 225 పరుగుల మేర మంచి స్కోరు సాధించింది. ధ్రువ్ జురెల్ (42), డొనోవాన్ ఫెరీరా (14 బంతుల్లో 47 నాటౌట్)లతో పాటు కెప్టెన్ రియాన్ పరాగ్ (50 బంతుల్లో 90) ఇన్నింగ్స్ ఇందుకు కారణం. అయితే, 226 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ అనూహ్య రీతిలో ఊదిపారేసింది. ఓపెనర్లు పాతుమ్ నిస్సాంక (33 బంతుల్లో 62), కేఎల్ రాహుల్ (40 బంతుల్లో 75).. వన్‌డౌన్ బ్యాటర్ నితీశ్ రాణా (17 బంతుల్లో 33) వేగంగా ఆడి పని పూర్తి చేశారు.

**ఇంతలా భయపడే రోజు వస్తుందనుకోలేదు**

ఇదిలా ఉంటే.. వైభవ్ సూర్యవంశీని త్వరగా పెవిలియన్‌కు పంపేలా తాను ముందు నుంచే సన్నద్ధమయ్యాయని జెమీసన్ తాజాగా వెల్లడించాడు. "పదిహేనేళ్ల పిల్లాడికి కూడా ఇంతలా భయపడే రోజు వస్తుందని నా జీవితంలో ఎప్పుడూ అనుకోలేదు. అతడిని అవుట్ చేసేందుకు మేము ఎన్నో వ్యూహాలు, ప్రణాళికలు రచించుకున్నాము. అందుకు తగ్గ ఫలితం వచ్చింది" అని జెమీసన్ చెప్పుకొచ్చాడు. రాజస్తాన్‌కు కీలకమైన ఓపెనింగ్ జోడీని విడదీసేందుకు తానూ, స్టార్క్ ప్లాన్ వేశామని.. అనుకున్నట్లే ఆరంభంలోనే వారిని వెనక్కి పంపామని హర్షం వ్యక్తం చేశాడు. కాగా 15 ఏళ్ల వైభవ్‌ను అవుట్ చేసిన తర్వాత.. 31 ఏళ్ల జెమీసన్ వైల్డ్‌గా సెలబ్రేట్ చేసుకున్నాడు. అతడి ముఖంలో ముఖం పెట్టి గట్టిగా అరుస్తూ చప్పట్లు కొట్టాడు. దీంతో బీసీసీఐ జెమీసన్‌ను మందలించడంతో పాటు అతడి ఖాతాలో ఓ డిమెరిట్ పాయింట్ జతచేసింది.

## దుర్గామాత కూడా ఫలితాలను అంచనా వేయలేదు: సౌరవ్ గంగూలీ

**కోల్‌కతా:** ప్రధాని మోదీ కానీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కానీ, బెంగాలీలు పూజించే దుర్గామాత కూడా 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను అంచనా వేయలేరని టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అన్నారు. మే 4వ తేదీన అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ జరనున్న నేపథ్యంలో ఆయన్ను ప్రశ్న అడగ్గా.. అలాంటి ప్రశ్నలకు తాను ఎలా సమాధానం ఇవ్వగలనన్నారు. సోమవారం బ్యాలెట్ బాక్సులను ఓపెన్ చేసిన తర్వాతే ఆ విషయం



తెలుస్తుందన్నారు. అప్పుడే మనకు సమాధానం దొరుకుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఊహాగానాలు పెరిగిపోతున్న నేపథ్యంలో.. మమతా దీదీ కానీ, మోదీజీ కానీ, దుర్గామాతా కానీ వాటిని అంచనా వేయలేరన్నారు. 294 స్థానాలు ఉన్న బెంగాల్ అసెంబ్లీకి రెండు దశల్లో ఎన్నికలు జరిగాయి. ఏప్రిల్ 23, 29వ తేదీల్లో ఆ ఎన్నికలు నిర్వహించారు. ఇక ఇవాళ సౌత్ 24 పరగనాస్ జిల్లాలో 15 పోలింగ్ బూత్‌ల పరిధిలో రీపోలింగ్ నిర్వహిస్తున్నారు. బెంగాల్ ఎన్నికలకు రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్ర బలగాలు భారీ స్థాయిలో బందోబస్తు నిర్వహించాయి. తొలి దశ పోలింగ్ 152 స్థానాలు, రెండో దశ 142 స్థానాల్లో జరిగింది. అయితే చాలా వరకు ఎగ్జిట్ పోల్స్ .. బీజేపీకే విజయాన్ని కట్టబెట్టాయి.

## స్పోర్ట్స్

### కోచ్‌లు, సెలక్టర్లు కావలెను! ఉండాల్సిన అర్హతలు ఇవే



గత కొన్నేళ్లుగా దేశవాళీ టోర్నీల్లో సత్తా చాటలేక చతికిలపడుతోంది తమిళనాడు క్రికెట్ జట్టు. ఈ నేపథ్యంలో తమిళనాడు క్రికెట్ సంఘం శిక్షణ బృందాన్ని బలోపేతం చేసే పనిలో పడింది.

వరుస వైఫల్యాలు

కాగా గత రంజీ సీజన్‌లో గ్రూప్ దశలో ఆరో స్థానంతో సరిపెట్టుకున్న తమిళనాడు జట్టు... సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నమెంట్‌లో సూపర్ లీగ్ దశకు చేరలేకపోయింది. దీంతో కోచింగ్ స్టాఫ్‌ను మార్పు చేయాలని భావించిన తమిళనాడు క్రికెట్ సంఘం (టీఎన్‌సీఏ) కొత్త కోచ్‌ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. పురుషుల, మహిళల విభాగాల్లో సీనియర్, జూనియర్ జట్లకు కొత్త కోచ్‌లను నియమించనుంది. అలాగే సెలెక్షన్ కమిటీ సభ్యులను సైతం ఎంపిక చేయనుంది. ఈ నెల 10 దరఖాస్తులకు చివరి తేదీ కాగా... పరిమిత ఓవర్లకు, టెస్టు ఫార్మాట్‌కు వేర్వేరు కోచ్‌లను ఎంపిక చేయనుంది.

ఉండాల్సిన అర్హతలు ఇవే


కాగా 60 సంవత్సరాలకు లోబడి ఉండి బీసీసీఐ లెవల్--2 కోచింగ్ సర్టిఫికెట్ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని టీఎన్‌సీఏ ఒక ప్రకటనలో తెలిపింది. 'నిబంధనల ప్రకారం కొత్త కోచ్‌ల నియామకం చేపడతాం. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం తదుపరి పరీక్షలు నిర్వహిస్తాం' అని టీఎన్‌సీఏ కార్యదర్శి భగవాన్ దాస్ తెలిపారు. ప్రస్తుతం తమిళనాడు జట్లకు సెంథిల్‌నాథన్, వెంకటరమణ కోచ్‌లుగా వ్యవహరిస్తున్నారు.




## ఆకట్టుకుంటున్న 'సతీ లీలావతి' ట్రైలర్

మెగా కోడలు లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'సతీ లీలావతి' ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. చాలా కాలం తర్వాత లావణ్య లీడ్ రోల్‌లో కనిపిస్తున్న ఈ చిత్రానికి 'భీమిలీ కబడ్డీ జట్టు', 'హమీ' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వం వహించారు. 'శాకుంతలం' ఫేమ్ మలయాళ నటుడు దేవ్ మోహన్ ఇందులో హీరోగా నటించగా, భార్యాభర్తల మధ్య జరిగే సరదా గొడవలు, ఎమోషన్స్‌ను మేళవించి ఒక పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా దీనిని తెరకెక్కించారు. ఈ సినిమాను మే 8, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ ముహూర్తం ఖరారు చేసింది.

## మైండ్ గేమ్‌తో వస్తున్న పృథ్వీరాజ్ సుకుమారన్.. ఆకట్టుకుంటున్న 'ఐ నోబడీ' టీజర్




మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, టాలెంటెడ్ నటి పార్వతి తిరువోతు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం (ఐ, నోబడీ). 'రోషాక్' వంటి ప్రయోగాత్మక చిత్రంతో మెప్పించిన దర్శకుడు నిసామ్ బషీర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అఫీషియల్ టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే, సినిమా కథాంశం ఒక వ్యక్తి తన అస్తిత్వం కోసం చేసే పోరాటం లేదా రహస్యం చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. ఒక సాధారణ ఉద్యోగి అనుకోకుండా కొన్ని క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకుంటాడు. ఆ ప్రమాదం నుండి తనను తాను కాపాడుకుంటూనే, తన కుటుంబాన్ని ఎలా రక్షించుకున్నాడు అనేదే ఈ చిత్ర ప్రధాన కథాంశంగా కనిపిస్తోంది. ఇందులో పృథ్వీరాజ్ సరికొత్త లుక్, పార్వతి నటన సినిమాపై భారీ అంచనాలను పెంచుతున్నాయి. వీరిద్దరి కాంబినేషన్ ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలవనుంది. జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రాణం పోసింది. ప్రతి సన్నివేశాన్ని తన మ్యూజిక్‌తో ఆయన ఎంతో ఉత్కంఠభరితంగా మలిచారు.



## వరుస యాక్షన్ చిత్రాలతో గోపిచంద్ దూకుడు..

### మరో యాక్షన్ డ్రామాకి రెడీ..!

టాలీవుడ్ యాక్షన్ హీరో గోపీచంద్ ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్నాడు. కెరీర్‌లో మరోసారి జోరు పెంచిన ఆయన, కొత్త కథలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. ప్రస్తుతం ఆయన దర్శకుడు సంకల్ప్ రెడ్డి తెరకెక్కిస్తున్న 'భరతవర్ష' చిత్రంలో నటిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా దృశ్యాలకు మంచి స్పందన లభించింది. ఈ చిత్రంలో గోపీచంద్ తన రూపాన్ని పూర్తిగా మార్చుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇదే సమయంలో, నూతన దర్శకుడు కుమార్ సాయి తో మరో చిత్రానికి కూడా ఆయన అంగీకరించారు. ఈ సినిమా చిత్రీకరణలో ఎక్కువ భాగం విదేశాల్లో జరగనుంది. సీనియర్ నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక తాజాగా గోపీచంద్ తన జాబితాలో మరో యాక్షన్ కథను చేర్చాడు. ప్రముఖ స్టంట్ మాస్టర్ వెంకట్ ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయం కానున్నారు. యాక్షన్ ప్రధానంగా సాగే ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు సామ్ సీఎస్ సంగీతం అందించనున్నారు. పలువురు ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ ప్రాజెక్టులో భాగమవుతున్నారు. ఈ కొత్త సినిమా ప్రారంభోత్సవం మే 3న హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరగనుంది. త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. ప్రస్తుతం చేతిలో ఉన్న చిత్రాలను పూర్తి చేసిన తర్వాత, గోపీచంద్ ఈ కొత్త యాక్షన్ చిత్ర షూటింగ్‌లో పాల్గొననున్నారు.

## 94 ఏళ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు అద్భుతం.. ఆకట్టుకుంటున్న 'సింగ్ గీతం' టీజర్!




భారతీయ సినీ చరిత్రలో అద్భుత ప్రయోగాలు చేసిన దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు, 94 ఏళ్ల వయసులో మళ్ళీ మెగాఫోన్ పట్టి సరికొత్త మ్యాజిక్ చేసేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వం వహించడమే కాకుండా కీలక పాత్రలో నటించిన చిత్రం 'సింగ్ గీతం'. ఈ సినిమా టీజర్‌ను తాజాగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'కల్కి 2898 ఎడి' దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. టీజర్ చూస్తుంటే ఒక వైవిధ్యమైన కథాంశంతో, సంగీత ప్రాధాన్యత ఉన్న చిత్రంగా ఇది కనిపిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ (డిఎస్పీ) ఈ చిత్రానికి అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని అందించారు. జూన్ 11వ తేదీన ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ వయసులో కూడా ఆయనలోని ఉత్సాహం చూసి సినీ ప్రముఖులు మరియు అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.

## తిరుపతి ఘటనపై రష్మీ ఆగ్రహం..

### ట్రోలింగ్‌పై గట్టి కౌంటర్ ఇచ్చిన జబర్ధస్త్ యాంకరమ్మ



బుల్లితెర, వెండితెరపై తనదైన గుర్తింపు తెచ్చుకున్న రష్మీ గౌతమ్ మరోసారి జంతువులపై తనకున్న ప్రేమను చాటుకున్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై తరచుగా స్పందించే రష్మీ, ముఖ్యంగా మూగజీవాల సంరక్షణ విషయంలో ఎప్పుడూ ముందుంటారు. తాజాగా తిరుపతిలో జరిగిన ఒక ఘటనపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో డీజిల్ కొరత సమస్యపై నిరసనల నేపథ్యంలో తిరుపతిలో ఒక ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎద్దుల బండిపై ఆటోను, దానిపై కొంతమంది వ్యక్తులను ఎక్కించి ఎద్దులతో లాగించిన ఘటన జరిగింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, రష్మీ గౌతమ్ తీవ్రంగా స్పందించారు. నిరసన పేరుతో మూగజీవాలపై ఇంత భారం మోపడం క్రూరత్వమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇలాంటి చర్యలు చేసే వారు తమ కర్మ ఫలితాన్ని అనుభవిస్తారు" అంటూ ఘాటుగా హెచ్చరించారు. అలాగే ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రష్మీ వ్యాఖ్యలపై కొంతమంది సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు దిగారు. గతంలో ఆమె నటించిన సినిమాలను ప్రస్తావిస్తూ వ్యక్తిగత విమర్శలు చేశారు.

## ఫ్యాన్స్ దగ్గర ఎక్కువ డబ్బులు తీసుకోవడం తప్పు..

### టికెట్ రేట్లపై రవిబాబు సంచలన వ్యాఖ్యలు!



వైవిధ్యమైన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే దర్శకుడు రవిబాబు, సినిమా టికెట్ల ధరలు, ఫ్యాన్స్ షోల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన స్వీయ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రేజర్ ఈ చిత్రం మే 08న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు రవిబాబు. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ డే ఫస్ట్ షోకి టాలీవుడ్‌లో టికెట్ రేట్లు పెంచడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సినిమా విడుదలైన మొదటి రోజు థియేటర్లకు వచ్చే ఫ్యాన్స్ దగ్గర ఎక్కువ డబ్బులు వసూలు చేయడం చాలా తప్పని తెలిపిన రవిబాబు మొదటి రోజు అభిమానులకు సినిమాను ఉచితంగా చూపించాలని అన్నారు. అభిమాన హీరో సినిమాను భుజాన వేసుకుని మోసేది వారే. అటువంటి వారిపై అదనపు భారం వేయడం సరికాదు అంటూ రవిబాబు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పెద్ద సినిమాల విడుదల సమయంలో టికెట్ ధరలు పెంచడం వల్ల సామాన్య అభిమానులు ఇబ్బంది పడుతున్నారని, దీనిని మార్చాలని ఆయన సూచించారు.



## హారర్ థ్రిల్లర్‌గా నవీన్ చంద్ర 'పోలీస్ కంప్లైంట్'

వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర వంటి ప్రతిభావంతులైన నటీనటుల కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రం 'పోలీస్ కంప్లైంట్' మే 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా హారర్ మరియు యాక్షన్ థ్రిల్లర్ అంశాల కలబోతగా రూపొందడం విశేషం. ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాలకృష్ణ మహారాణా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా చిత్ర బృందం ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను ఇచ్చింది. చిత్రంలో కీలక పాత్ర పోషించిన నటుడు కృష్ణసాయి పుట్టినరోజును పురస్కరించుకుని, దివంగత సూపర్ స్టార్ కృష్ణపై చిత్రీకరించిన ఒక ప్రత్యేక గీతాన్ని విడుదల చేశారు. ఈ పాట ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినిమాపై అంచనాలను పెంచుతోంది. దర్శకుడు సంజీవ్ మేగోటి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించారు. 'చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ' అనే వైవిధ్యమైన కాన్సెప్ట్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా సాగుతూనే, ప్రేక్షకులకు వెన్నులో వణుకు పుట్టించే హారర్ ఎలిమెంట్స్ ఇందులో పుష్కలంగా ఉండబోతున్నాయి. గతంలో 'ఆదిపర్వం', 'రాఘవరెడ్డి', 'అఘోర' వంటి చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరుచుకున్న సంజీవ్ మేగోటి, ఈసారి పోలీస్ కంప్లైంట్ సినిమాతో మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. ఈ చిత్రంలోని ప్రధాన ఆకర్షణ నటీనటుల ఎంపిక. వరలక్ష్మి శరత్‌కుమార్ తన పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో సరికొత్త షేడ్స్ చూపించనుండగా, వెర్సటైల్ హీరో నవీన్ చంద్ర ఒక విభిన్నమైన రోల్‌లో మెరవబోతున్నారు. వీరిద్దరి మధ్య సాగే డ్రామా సినిమాకు ప్రధాన బలంగా నిలవనుంది. కేవలం ప్రధాన జంట మాత్రమే కాకుండా, ఈ చిత్రంలో ఏకంగా 52 మంది సీనియర్ ఆర్టిస్టులు నటించడం విశేషం. రాగిణి ద్వివేది, ఆదిత్య ఓం, రవిశంకర్, శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, శరత్ లోహితశ్వ, జెమినీ సురేష్ వంటి అనుభవజ్ఞులైన నటులు కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. భారీ తారాగణం ఉండటం వల్ల సినిమాలోని ప్రతి సన్నివేశం చాలా గ్రాండ్‌గా, పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని తెలుస్తోంది. సాంకేతిక పరంగా కూడా ఈ చిత్రం ఉన్నత ప్రమాణాలతో రూపొందింది. ముగ్గురు సంగీత దర్శకులు ఆరోహణ సుధీంద్ర, సంజీవ్ మేగోటి మరియు సుధాకర్ మారియో ఈ చిత్రానికి బాణీలు సమకూర్చగా, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ బాధ్యతను స్వయంగా దర్శకుడే తీసుకున్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,